RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 323 బుధవారం 25 - 06 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై

## రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు




- ఆ ముగ్గురు కోటీశ్వరులు ఎలా అయ్యారని ప్రశ్న
- రైతులకే తమ ప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యమన్న సీఎం రేవంత్
- గత కేసీఆర్ ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ధ్యేయమని ప్రకటన
- పదేళ్ల బీఆర్ఎస్, 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమన్న ముఖ్యమంత్రి

రేవంత్,ఉత్తమ్‌లకు

## హరీశ్ రావు సవాల్



- తెలంగాణ ప్రభుత్వ రైతు భరోసా సంబరాలపై హరీశ్ రావు తీవ్ర విమర్శ
- రైతులకు కష్టాలు మిగిల్చి ఉత్సవాలు చేసుకుంటున్నారని మండిపాటు
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం 11 సార్లు రైతుబంధు ఇచ్చిందని గుర్తు చేసిన హరీశ్
- రూ.80 వేల కోట్లు పంపిణీ చేసినా ఏనాడూ సంబరాలు చేసుకోలేదని వెల్లడి
- గోదావరి-బనకచర్ల అంశంపై ప్రభుత్వ పెద్దలకు అవగాహన లేదని ఎద్దేవా

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'రైతు భరోసా' విజయోత్సవ సభల పట్ల మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తూ సంబరాలు నిర్వహించుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎలాంటి నైతిక అర్హత లేదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల కోసం ఏం చేసిందని ఈ ఉత్సవాలు జరుపుకుంటుందో చెప్పాలని ప్రశ్నించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాము రైతులకు అందించిన తోడ్పాటును హరీశ్ రావు గుర్తుచేశారు. "మేము - మిగతా 2 లో

పార్టీ నాయకులకు ముఖ్యమంత్రి

## రేవంత్ కీలక సూచనలు

- రాబోయే రోజుల్లో అనేక సవాళ్ల న్నాయన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్, జమిలి ఎన్నికల వంటివి రానున్నాయని ప్రస్తావన
- త్వరలో మార్కెట్, దేవాలయ కమిటీల్లో నామినేటెడ్ పోస్టుల భర్తీకి చర్యలు
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు పార్టీని సిద్ధం చేయాలని సూచన
- కష్టపడి పనిచేస్తేనే పార్టీలో పదవులు వస్తాయని స్పష్టం



భవిష్యత్తులో అనేక సవాళ్లు ఎదురుకానున్నందున వాటిని అధిగమించేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. డీలిమిటేషన్ ప్రక్రియ, మహిళా రిజర్వేషన్ల అమలు, జమిలి ఎన్నికల నిర్వహణ వంటి కీలక పరిణామాలు భవిష్యత్తులో చోటుచేసుకోనున్నాయని ఆయన పార్టీ నేతలకు వివరించారు. పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. త్వరలోనే మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీలలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. - మిగతా 2 లో

ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై

## భారత్ వైఖరిని ప్రపంచానికి చెప్పాం

- ఉగ్రవాదంపై భారత్ కఠిన విధానం
- 'ఆపరేషన్ సిందూర్'తో ప్రపంచానికి స్పష్టం అయ్యింది
- 'ఎలాంటి వివక్షతలు లేని బలమైన భారతదేశాన్ని కోరుకున్న
- గౌరవీయులైన వ్యక్తుల ఆదర్శాలపై తమ ప్రభుత్వం పనిచేస్తోంది
- 'పహల్గామ్‌లో ఉగ్రవాదులు మారణహోమం సృష్టించిన తరువాత,
- భారత్ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది
- ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి




## ఇజ్రాయెల్ కు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన ట్రంప్

- ఇజ్రాయెల్, ఇరాన్ పరస్పర దాడులపై ట్రంప్ తీవ్ర ఆగ్రహం
- కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరు దేశాలూ ఉల్లంఘించాయని వెల్లడి
- వెంటనే పైలట్లను వెనక్కి పిలవాలని ఇజ్రాయెల్‌కు ట్రంప్ హెచ్చరిక
- ఇజ్రాయెల్ చర్యపై తాను సంతోషంగా లేనన్న అమెరికా అధ్యక్షుడు
- టెల్ అవీవ్ శాంతించాలని, అదే తాను కోరుకుంటున్నానని స్పష్టం




మహారాష్ట్ర ఎన్నికలు

## చట్టప్రకారమే జరిగాయ్

- ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై ఎలక్షన్ కమిషన్ అధికారికంగా స్పందించింది
- డౌట్ ఉంటే వచ్చి కలవండి క్లారిటీ ఇస్తాం
- పోలింగ్ స్టేషన్లలోని సీసీ ఫుటేజీలను విడుదల చేయలేము
- అది ఓటర్ల గోప్యతకు భంగం కలిగించినట్లే: ఎలక్షన్ కమిషన్



మహారాష్ట్రలో 2024లో జరిగిన ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై ఎలక్షన్ కమిషన్ అధికారికంగా స్పందించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎలక్షన్లు చట్ట ప్రకారమే జరిగాయని పేర్కొంది. అయినా ఇంకా ఏమైనా అనుమానాలు ఉంటే, తమకు లేఖ రాస్తే వివరణ ఇస్తామనీ లేదా వ్యక్తిగతంగా రాహుల్ వచ్చి కలిస్తే అన్ని అంశాలపై చర్చించాలని కమిషన్ భావిస్తోందని ఈసీ వివరించింది.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకల జరిగాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ - మిగతా 2 లో

వైసీపీ అధినేత జగన్‌పై

## మరో కేసు నమోదు




- గుంటూరు మిర్చి యార్డు పర్యటన వివాదం
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి, అనుమతి లేకుండా ప్రసంగించారని ఆరోపణ
- జగన్‌తో పాటు అంబటి, మరికొందరు వైసీపీ నేతలపైనా కేసు
- 41ఏ నోటీసులు జారీ చేసిన నల్లపాడు పోలీసులు

42 కీలక అంశాలకు


## ఆమోదం

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం
- జిల్లా స్థాయిలో తొలి అడుగు కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో 42 అంశాలకు ఆమోదం
- రాష్ట్రంలో మరో 9 అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు ఆమోదం
- రాష్ట్రంలో పలు సంస్థలకు భూ కేటాయింపులకు మంత్రివర్గం ఆమోదం



సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో 42 అంశాలకు ఆమోదం తెలిపారు. అజెండా అంశాల అనంతరం రాజకీయ అంశాలపై చర్చించారు. రాజధాని అమరావతిలో చేపడుతున్న మలివిడత భూ సమీకరణపై మంత్రివర్గ సమావేశంలో చర్చించారు. తొలివిడత భూ సమీకరణకు వర్తించిన నిబంధనలే మలివిడత భూ సమీకరణకు వర్తింప చేయాలని నిర్ణయించారు.దాటవేత ధోరణి సరికాదు: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలు ఇన్‌ఛార్జ్ మంత్రి నేతృత్వంలో జిల్లా స్థాయిలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు - మిగతా 2 లో

## శ్రీశైలం ఆలయ భద్రతపై ఆందోళన




- శ్రీశైలంలో బుల్లెట్లు లభ్యం
- లోపాలు సరిదిద్దుకోని వైనం
- బాంబులు, బుల్లెట్‌లు లభించడంతో సంచలనం
- శ్రీశైలంలోని ప్రధాన ఆలయం సమీపంలో ఉన్న వాసవి సత్రానికి ఎదురుగా ఉన్న రోడ్డు డివైడర్‌పై బాంబులు, బుల్లెట్‌లు లభ్యం
- రాష్ట్రంలో తిరుమల తర్వాత అతిపెద్ద ఆలయంగా శ్రీశైలం గుర్తింపు పొందినప్పటికీ, భద్రత చర్యలు మాత్రం అధ్వానంగా మారాయి

బడిపిల్లలను ధర్నాకు తీసుకెళ్లిన ఘటనపై

## మంత్రి లోకేశ్ ఆగ్రహం

- బడిపిల్లలను ధర్నాకు తీసుకెళ్లిన వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే
- వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే బడిపిల్లలను ధర్నాకు తీసుకెళ్లిన ఘటనపై మంత్రి లోకేశ్ ఆగ్రహం
- స్కూల్ యూనిఫామ్‌లో ఉన్న విద్యార్థులతో కలెక్టరేట్ వద్ద నిరసన చేయించారు
- ఘటనపై అత్యవసరంగా విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశం
- కార్యక్రమం అనంతరం విద్యార్థులు తిరిగి వస్తుండగా ప్రమాదంలో గాయపడి ఇద్దరి పరిస్థితి సీరియస్



వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే బడిపిల్లలను ధర్నాకు తీసుకెళ్లిన ఘటనపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై శ్యామ్ అనే వ్యక్తి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పెట్టిన ట్వీట్‌కు మంత్రి లోకేశ్ స్పందించారు. రాష్ట్రంలో సోమవారం జరిగిన వైఎస్సార్సీపీ యువత పోరుకు పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పెదపెంకి ఎంపీపీ స్కూల్ విద్యార్థులను బలవంతంగా ధర్నాకు తీసుకెళ్లారు. స్కూల్ యూనిఫామ్‌లో ఉన్న విద్యార్థులతో కలెక్టరేట్ వద్ద నిరసన చేయించారు.ప్రమాదంలో గాయపడిన విద్యార్థులు: కార్యక్రమం అనంతరం విద్యార్థులు తిరిగి వస్తుండగా ప్రమాదంలో గాయపడి ఇద్దరి పరిస్థితి సీరియస్‌గా ఉందని శ్యామ్ తెలిపారు. పిల్లలను ధర్నాకు తీసుకెళ్తుంటే అనుమతించిన ఎంఈవో, హెచ్?ఎంలపై చర్యలు తీసుకోవాలని లోకేశ్‌ను ట్యాగ్ చేస్తూ - మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

## బడిపిల్లలను ధర్నాకు తీసుకెళ్లిన ఘటనపై మంత్రి లోకేశ్ ఆగ్రహం



శ్యామ్ ట్వీట్ చేశారు. ఈ విషయాన్ని శ్యామ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ ఘటన చాలా దారుణం, నేరం అని స్పందించిన మంత్రి లోకేశ్ అత్యవసరంగా విచారించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. పార్టీల స్వప్రయోజనాల కోసం పాఠశాలల జోలికి పోవద్దని మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు.

## రేవంత్,ఉత్తమ్‌లకు హరీశ్ రావు సవాల్

అధికారంలో ఉన్నప్పుడు 11 దఫాలుగా రైతుబంధు పథకం కింద రైతుల ఖాతాల్లోకి నేరుగా రూ.80 వేల కోట్లు జమ చేశాం. కానీ, ఏనాడూ ఇలాంటి ఉత్సవాలు, సంబరాలు నిర్వహించుకోలేదు" అని ఆయన తెలిపారు. రైతులకు పంట పెట్టుబడి సాయాన్ని నిజాయతీగా అందించాలనే లక్ష్యంతోనే ఆ కార్యక్రమాన్ని అమలు చేశామని పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సృష్టించిన ఆర్థిక ఇబ్బందుల సమయంలో కూడా, ఎమ్మెల్యేలు, ఎంపీల జీతాల్లో కోత విధించినప్పటికీ, రైతులకు రైతుబంధు నిధుల జమ మాత్రం ఆపలేదని ఆయన నొక్కి చెప్పారు.కేసీఆర్ సారథ్యంలో తాము ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుని, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని హరీశ్ రావు అన్నారు. "నేడు దేశంలోని కొన్ని రాష్ట్రాలు రైతుబంధు తరహా పథకాలను అమలు చేస్తున్నాయంటే, దానికి కారణం కేసీఆర్ ముందుచూపే" అని ఆయన అభిప్రాయపడ్డారు.ఇదే సందర్భంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తావిస్తున్న గోదావరి-బనకచర్ల ఎత్తిపోతల పథకంపై తెలంగాణ ప్రభుత్వ పెద్దలకు కనీస అవగాహన కూడా లేదని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గానీ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గానీ వస్తే తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు ఎలాంటి నష్టం వాటిల్లుతుందో వివరించడానికి తాను సిద్ధమని హరీశ్ రావు స్పష్టం చేశారు. ం

## కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు

తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ హయాంలో అప్పుల కుప్పగా మారితే, కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు మాత్రం ఎలా సంపన్నులయ్యారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన 'రైతు నేస్తం' కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, తమ 18 నెలల కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు.కేవలం తొమ్మిది రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి రూ.9 వేల కోట్ల నిధులను జమ చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. రైతుల ఆశీర్వాదం వల్లే తాను చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అయ్యానని, వారి అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తమ ప్రజా ప్రభుత్వంలో రైతులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఆ తర్వాతే మహిళలు, యువతకు స్థానం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగలా మార్చేందుకే వైఎస్ రాజశేఖరరెడ్డి ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల మందికి పైగా రైతులకు రుణమాఫీ చేశామని ఆయన తెలిపారు. గతంలో వరి వేసుకుంటే ఉరేననే పరిస్థితి ఉండేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పి, 48 గంటల్లోనే డబ్బులు జమ చేశామని వివరించారు. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలవడం గర్వకారణమని, వ్యవసాయం అంటే రైతును రాజును చేయడమేనని ఆయన ఉద్ఘాటించారు.ఈ సందర్భంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ రాష్ట్రం నెత్తిన రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పులు పెట్టి వెళ్లారని ఆరోపించారు. లక్ష కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం, కూలడం కూడా జరిగిపోయిందని విమర్శించారు. "కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? రాష్ట్రం దివాలా తీస్తే వారంతా ఎలా సంపన్నులయ్యారు?" అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 60 వేల ఉద్యోగాలు కల్పించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామాల్లో 'అమ్మ ఆదర్శ పాఠశాలలు' తీసుకువచ్చి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని పునరుద్ఘాటించారు. ఇందుకోసం అనేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మహిళలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నామని, వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌పై విద్యుత్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు.మహిళలకు రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందించి ఆదుకున్నామని చెప్పారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శిల్పారామంలో 150 షాపుల ఏర్పాటుకు స్థలం కేటాయించామని అన్నారు. వెయ్యి బస్సులు కొని ఆర్టీసీకి మహిళలు అద్దెకు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని, 8 వేల ఐకేపీ కేంద్రాలను మహిళలకే అప్పగించామని వివరించారు. పాఠశాలల్లో ఆహార పదార్థాల సరఫరా బాధ్యతను కూడా స్వయం సహాయక సంఘాలకే అప్పగించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

## ఇజ్రాయెల్ కు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన ట్రంప్

ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, ఇరు దేశాలు పరస్పర దాడులకు పాల్పడటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్‌తో పాటు ఇజ్రాయెల్ కూడా ఉల్లంఘించిందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి, తక్షణమే తమ పైలట్లను వెనక్కి పిలవాలని, బాంబు దాడులు నిలిపివేయాలని ఆయన గట్టిగా హెచ్చరించారు.ది హేగ్‌లో జరిగే నాటో సదస్సుకు బయలుదేరే ముందు మీడియాతో మాట్లాడిన సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత కూడా ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలు మళ్లీ దాడులు చేసుకున్నాయనే విషయాన్ని ఆయన ధృవీకరించారు. "ఇరాన్‌తో పాటు ఇజ్రాయెల్ కూడా కాల్పుల విరమణను ఉల్లంఘించింది. ఇజ్రాయెల్ చర్య పట్ల నేను సంతోషంగా లేను. టెల్ అవీవ్ శాంతించాలి. అదే నేను కోరుకుంటున్నా" అని ట్రంప్ స్పష్టం చేశారు. "ఇజ్రాయెల్.. ఆ బాంబులను వేయొద్దు. అలా చేస్తే అది తీవ్ర ఉల్లంఘనే అవుతుంది. మీ పైలట్లను తక్షణమే వెనక్కి రప్పించండి" అని డొనాల్డ్ ట్రంప్ స్పష్టంగా పేర్కొన్నారు. ఇరాన్‌పై దాడుల విషయంలో గతంలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచిన ట్రంప్, గత రెండు వారాల వ్యవధిలో మిత్రదేశమైన ఇజ్రాయెల్‌కు ఇలా బహిరంగంగా, సూటిగా హెచ్చరికలు జారీ చేయడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

## వైసీపీ అధినేత జగన్‌పై మరో కేసు నమోదు

ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ పై మరో పోలీసు కేసు నమోదైంది. ఈ ఏడాది ఫిబ్రవరి 19న గుంటూరు మిర్చి యార్డులో ఆయన జరిపిన పర్యటనకు సంబంధించి ఈ కేసు దాఖలైంది. అప్పట్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమలులో ఉండగా, నిబంధనలు ఉల్లంఘించారన్న ఆరోపణలపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.పూర్తి వివరాల్లోకి వెళితే... ఫిబ్రవరి 19న మిర్చి రైతులను పరామర్శించేందుకు జగన్ గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లారు. అయితే, ఆ సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉందని, వైసీపీ నేతలు ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా యార్డుకు వచ్చి హడావుడి చేశారని ఆరోపణలున్నాయి. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వ ప్రాంగణమైన మిర్చి యార్డులో జగన్ రాజకీయ ప్రసంగాలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటన నేపథ్యంలో జగన్‌తో పాటు మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, కావటి మనోహర్‌నాయుడు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి తదితరులపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. వీరందరికీ ఇప్పటికే సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేశారు. పోలీసులు పిలిచినప్పుడు నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో సూచించారు.కాగా, పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలోనూ జగన్‌పై కేసు నమోదైన విషయం విదితమే. తాజాగా గుంటూరు మిర్చి యార్డు ఘటనతో ఆయనపై మరో కేసు నమోదైనట్లయింది.

# 42 కీలక అంశాలకు ఆమోదం

### మొదటిపేజీ తరువాయి



నిర్వహించాలని స్పష్టం చేశారు. ఏడాదిలోగా అన్ని రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి తేల్చి చెప్పారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఇబ్బందులు ఉంటే ఎన్నిసార్లైనా తనతో మాట్లాడొచ్చు అని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యల సాకుతో సమస్య దాటవేత ధోరణి సరికాదని అన్నారు. ప్రతీ నియోజవర్గ కేంద్రంతో పాటు మండలంలో అన్న కాంటీన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కాంటీన్ల నిర్వహణ, పర్యవేక్షణ, విరాళాలకు ఓ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.రైతులకు ఉచిత విద్య, వైద్య చికిత్స: అమరావతిలో మౌలిక వసతుల కోసం మరోసారి భూసమీకరణ చేయాలని కేబినెట్ నిర్ణయించిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఒకేరకమైన రూల్స్‌తో ల్యాండ్ పూలింగ్ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు మీడియాకు వివరించారు.ప్రజలకు ఇబ్బంది లేకుండా నిబంధనలు సవరించామని ఎన్‌జీటీ, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం జలవనరులను రక్షిస్తామని మంత్రి తెలిపారు. అసైన్డ్, దేవాదాయ, లంక భూములపై జేసీతో దర్యాప్తు చేయిస్తామని అలానే సర్వే సమయంలో సరిహద్దుల వద్ద సమస్యలు రాకుండా చూస్తామని వెల్లడించారు. స్థానిక రైతులకు ఉచిత విద్య, వైద్య చికిత్స అందిస్తామని అన్నారు. గతంలో పునాదులు పూర్తయిన భవనాలు తొలుత పూర్తి చేస్తామని అలానే టెండర్లు దక్కించుకున్న జీఏడీ, హెచ్‌వోడీ టవర్లను ఎన్‌సీసీ, ఎల్ అండ్ టీ, షాపూర్ పల్లోంజీ సంస్థకు అప్పగిస్తామని వెల్లడించారు. సీఆర్‌డీఏ సమావేశ నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి తెలిపారు.

**మరిన్ని కేబినెట్ నిర్ణయాలు:**

రాష్ట్రంలో పలు సంస్థలకు భూ కేటాయింపులకు మంత్రివర్గం ఆమోదం

పురపాలకశాఖలో 40 బిల్డింగ్ ఇన్‌స్ట్రక్టర్ల పోస్టుల అప్‌గ్రేడ్‌కు ఆమోదం

రాష్ట్రంలో మరో 9 అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు ఆమోదం

భవన నిర్మాణ చట్టంలో నిబంధనల సవరిస్తూ, సులువుగా అనుమతులు వచ్చేలా కొన్ని సవరణలకు ఆమోదం

టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయికి స్పోర్ట్స్ కోటా కింద డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయం

తిరుపతి జిల్లా వడమాలపేటలో 12.07 ఎకరాలను పర్యాటకశాఖకు బదిలీకి అనుమతి

## పార్టీ నాయకులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సూచనలు

### మొదటిపేజీ తరువాయి

అదేవిధంగా, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికకు పార్టీ శ్రేణులను ఇప్పటి నుంచే సమాయత్తం చేయాలని ఆయన సూచించారు.పార్టీ కోసం నిరంతరం శ్రమించే వారికే సముచిత స్థానం లభిస్తుందని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. "మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా పనిచేయాలి. ఇందుకోసం బూత్ స్థాయి నుంచి గ్రామ, మండల స్థాయి వరకు పార్టీ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేయాలి. పార్టీ కమిటీల్లోని నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాల్సిందే. పనితీరు కనబరిస్తేనే పదవులు దక్కుతాయి. పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు అండగా నిలిచి, కష్టపడి పనిచేసిన వారికి ఇప్పటికే పదవులు ఇచ్చాం, భవిష్యత్తులో కూడా ప్రాధాన్యత ఉంటుంది" అని రేవంత్ రెడ్డి అన్నారు.నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకుని పార్టీ నాయకులు ముందుకు సాగాలని ఆయన హితవు పలికారు. అవసరమైతే తాను కూడా గ్రామాల్లో పర్యటించేందుకు సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పార్టీ, ప్రభుత్వం మధ్య పూర్తి సమన్వయంతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని ఆయన పునరుద్ఘాటించారు.



## ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ వైఖరిని ప్రపంచానికి చెప్పాం



### మొదటిపేజీ తరువాయి

ఉగ్రవాదంపై భారతదేశం అనుసరిస్తున్న కఠిన విధానాన్ని ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి స్పష్టం చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశ ప్రయోజనాల కోసం తమ ప్రభుత్వం కచ్చితంగా తగిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.మహాత్మా గాంధీ, ఆధ్యాత్మికవేత్త, సామాజిక సంస్కర్త శ్రీ నారాయణ గురుల శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన భారత తయారీ ఆయుధాల గురించి మాట్లాడారు. భారత్-పాక్ ఘర్షణల సమయంలో ఇండియన్ మేడ్ ఆయుధాలు తమ ప్రభావాన్ని చూపించాయని పేర్కొన్నారు. అయితే ఆయన పాకిస్థాన్ పేరును ఎక్కడా ఎత్తలేదు.పహల్గాంలో మారణహోమం సృష్టించిన ఉగ్రవాదుల గురించి చెబుతూ, 'భారతీయుల రక్తాన్ని చిందించిన ఉగ్రవాదులు ఎక్కడా దాక్కున్నా, అవి వారికి ఏమాత్రం సురక్షితం కాదని మేము నిరూపించాం' అని ప్రధాని మోదీ అన్నారు.

**బలమైన భారతదేశం కోసం**

నారాయణగురు శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోదీ, 'ఎలాంటి వివక్షతలు లేని బలమైన భారతదేశాన్ని కోరుకున్న గౌరవీయులైన వ్యక్తుల ఆదర్శాలపై తమ ప్రభుత్వం పనిచేస్తోందని ప్రధాని మోదీ ఈ సందర్భంగా అన్నారు. గత 11 ఏళ్లుగా తమ ప్రభుత్వం భారతదేశాన్ని సామాజిక, ఆర్థిక, రక్షణ రంగాల్లో బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని మోదీ పేర్కొన్నారు.

**రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్' భారత్**

భారతదేశం తన రక్షణ అవసరాల కోసం విదేశాలపై ఆధారపడడం క్రమంగా తగ్గుతోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ స్వయంగా తన దేశీయంగా ఆయుధాలు తయారు చేస్తూ రక్షణ రంగంలో ఆత్మనిర్భర్?గా మారుతోందని ఆయన స్పష్టం చేశారు.

**22 నిమిషాల్లో శత్రువులు మోకరిల్లేలా చేశాం**

'పహల్గామ్‌లో ఉగ్రవాదులు మారణహోమం సృష్టించిన తరువాత, భారత్ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. పాకిస్థాన్, పాక్? ఆక్రమిత కశ్మీర్?లోని ఉగ్ర స్థావరాలపై ఖచ్చితమైన దాడులు చేసింది. దేశీయంగా తయారు చేసిన ఆయుధాలు వాడిన భారత సైన్యం కేవలం 22 నిమిషాల్లోనే శత్రువులు మోకరిల్లేరా చేసింది' అని మోదీ అన్నారు. అంతేకాదు భవిష్యత్?లో ప్రపంచవ్యాప్తంగా మేడిన్? ఇండియా ఆయుధాలు వాడే రోజు వస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు మోదీ పేర్కొన్నారు.

**వారి కోసం సంక్షేమ పథకాలు**

సమాజంలో అణగారిన, వెనుకబడిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం తమ ప్రభుత్వం గృహనిర్మాణం, తాగు నీరు, ఆరోగ్య బీమా మొదలైన సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని మోదీ చెప్పారు.

గతంలో కంటే, తాము అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో ఎక్కువ సంఖ్యలో ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్?ను ప్రారంభించామని ప్రధాని అన్నారు.

## మహారాష్ట్ర ఎన్నికలు చట్టప్రకారమే జరిగాయ్

### మొదటిపేజీ తరువాయి

ఆరోపించారు. ఓ ప్రముఖ దినపత్రికకు రాసిన ఆర్టికల్‌లో 2024 మహారాష్ట్ర ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందనీ, రాబోయే బిహార్ ఎన్నికల్లోనూ అదే జరగబోతోందని రాహుల్? బీజేపీ, ఈసీలపై రాహుల్ విమర్శలు చేశారు. దీంతో ఆయన? రాసిన కథనంపై ఈసీ స్పందించింది. జూన్ 12 ఈ-మెయిల్ ద్వారా రాహుల్ గాంధీకి లేఖ రాసింది. అందులో మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో బూత్‌లెవల్ ఏజెంట్లతో సహా వేలమంది పాల్గొన్నారని ఈసీ వెల్లడించింది.మహారాష్ట్ర ఎన్నికల కోసం 1,00,186 మంది బూత్?లెవల్? అధికారులు, 288 మంది ఎలక్టోలర్ రిజిస్ట్రేషన్? అధికారులు, 139 మంది పరిశీలకులు, 41 మంది పోలీసు సిబ్బంది, 288 మంది రిటర్నింగ్? అధికారులను కమిషన్? నియమించిందని తెలిపింది. 1,08,026 మంది బూత్ లెవల్ ఏజెంట్లను కేంద్ర, రాష్ట్ర రాజకీయ పార్టీలు నియమించాయని వివరించింది. వీరిలో 28,421 మంది కాంగ్రెస్ ఏజెంట్లు ఉన్నారని తెలిపింది. ఒక వేళ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని అనిపిస్తే, ఎలక్షన్ జరిగిన 45 రోజుల్లోగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయవచ్చుకదా అని ఈసీ పేర్కొంది.గత సంవత్సరపు ఎన్నికల్లో ఫడ్నవీస్ ప్రభుత్వం 38,000 ఓట్లతో గెలిచిందని, కేవలం ఐదు నెలల్లోనే ఓటర్ల జాబితా ఎనిమిది శాతం పెరిగిందన్నారు. అందులో నాగ్‌పూర్ సౌత్ వెస్ట్‌లో గుర్తు తెలియని వ్యక్తులు ఓటు వేసినట్లుగా బూత్ లెవల్ అధికారులు తెలిపారని రాహుల్? గాంధీ అన్నారు. అందుకే సీసీ పుటేజీలను విడుదల చేయాలని ఆయన డిమాండ్? చేశారు. అయితే సీసీ




ఫుటేజ్ విడుదల చేయలేమని ఈసీ తేల్చిచెప్పింది.

# శ్రీశైలం ఆలయ భద్రతపై ఆందోళన

### మొదటిపేజీ తరువాయి


శ్రీశైలంలోని ప్రధాన ఆలయం సమీపంలో ఉన్న వాసవి సత్రానికి ఎదురుగా ఉన్న రోడ్డు డివైడర్‌పై బాంబులు, బుల్లెట్?లు లభించడంతో రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. శ్రీశైలానికి వచ్చే ప్రముఖులందరూ వాసవి సత్రానికి సమీపంలోని శ్రీ కృష్ణ దేవరాయ గోపురం ప్రధాన ద్వారం వద్ద తమ వాహనాలను పార్క్ చేసి ఆలయ ప్రాంగణంలోకి నడచి వెళ్తుంటారు. అంతటి కీలకమైన ప్రదేశం సమీపంలో బాణసంచాతో పాటుగా బుల్లెట్?లు లభించడం గమనార్హం. ఇక్కడే ఎర్రటి వస్త్రం ఉండటంతో పోలీసులు మావోయిస్టుల కార్యకలాపాలపైనా దర్యాప్తు చేస్తున్నారు.రాష్ట్రంలో తిరుమల తర్వాత అతిపెద్ద ఆలయంగా శ్రీశైలం గుర్తింపు పొందినప్పటికీ, భద్రత చర్యలు మాత్రం అధ్వానంగా మారాయి. శ్రీశైలానికి వెళ్లేందుకు రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయి. కర్నూలు - నంద్యాల వైపు నుంచి వచ్చేవారికి ఒక మార్గం, తెలంగాణ నుంచి వచ్చేవారికి మరొక మార్గం మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అటవీ ప్రాంతాల చుట్టూ ఉన్నందున, రెండు మార్గాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, సంఘ వ్యతిరేక శక్తులు పుణ్యక్షేత్రం పరిధిలోకి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. కానీ ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. అటవీ శాఖ చెక్‌పోస్టులు ఉన్నా వారి దృష్టి మారణాయుధాలపై ఉండడం లేదు.పలు కోణాల్లో దర్యాప్తు: శ్రీశైలం, సున్నిపెంట ప్రాంతాలు నల్లమల అటవీ పరిధిలో ఉన్నందున, అక్కడ మాజీ మావోయిస్టుల హవా నడుస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. ఆదిలాబాద్ పోలీసులు కొన్ని నెలల క్రితం సున్నిపెంటకు చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు వట్టి వెంకట రెడ్డిని, మరో ఇద్దరి వద్ద మారణాయుధాలు కలిగి ఉండడంతో పాటు ఒక వ్యక్తిని చంపడానికి కుట్ర పన్నారన్న ఆరోపణలపై అరెస్టు చేశారు. అతడు



మాజీ మావోయిస్టు కావడంతో పోలీసులు అప్రమత్తమై నల్లమల ప్రాంతంపై దృష్టి సారించారు. మావోయిస్టులు మళ్లీ బలోపేతం కావడానికి ప్రయత్నిస్తున్నారా? అన్న కోణంపై పోలీసులు విచారించారు. తాజాగా సోమవారం శ్రీశైలంలో బాంబులతో పాటు, బుల్లెట్లు ఓ ఎర్రని వస్త్రం కనిపించడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.శ్రీశైలానికి వచ్చే వారిని తనిఖీ చేయకపోవడంతో పాటు కనీసం ప్రధాన ఆలయంలోకి వెళ్లేవారిని కూడా తనిఖీ చేసే వ్యవస్థ కనిపించడం లేదు.సర్వ దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శ్రీఘ్ర దర్శనం వంటి తదితర సేవలకు టికెట్లు తీసుకునే వారికి మాత్రమే ప్రత్యేక క్యూ లైన్లు ఉన్నాయి. భక్తుల టిక్కెట్లను పరిశీలిస్తున్నాగానీ వారిని పూర్తిస్థాయిలో తనిఖీ చేయడం లేదు.ఆలయానికి వెళ్లే క్యూ లైన్ల మార్గాల్లో అక్కడక్కడా డోర్‌ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ఉన్నప్పటికీ, వాటిలో చాలా వరకు పని చేయడం లేదు. పలువురు మొబైల్? ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను యథేచ్ఛగా తీసుకువెళుతున్నా పట్టించుకోవడం లేదు.ఆలయం లోపల సెల్ ఫోన్లు పని చేయకుండా నిరోధించడానికి జామర్లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉన్నప్పటికీ దానిని ఇంకా అమలు కాలేదు.పోలీసు అధికారులు హెచ్చరించినా: శ్రీశైలం ఆలయ భద్రతను పటిష్ఠంగా ఉండేలా పోలీసు, నిఘా, ఆక్టోపస్ విభాగం ఉన్నతాధికారులు పలు కీలక సిఫార్సులు చేశారు. భద్రత పరంగా చాలా లోపాలు ఉన్నాయని, వాటిని సరిచేసుకోవాలని చెప్పినా అస్సలు పట్టించుకోవడం లేదు.

# ఇంతకూ ధర్మాసనం ఎందుకు

గవర్నర్లు బిల్లుల ఆమోదంపై కాలపరిమితిని పాటించకపోవడం రాజ్యాంగ సమస్యగా మారింది. రాష్ట్రపతి 14 కీలక ప్రశ్నలతో సుప్రీంకోర్టును సందర్శించడంతో, పాలనా జాప్యాలపై చర్చ మరింత తీవ్రతరమైంది. న్యాయస్థానాల్లో పెండింగ్ కేసులు, కేంద్ర రాష్ట్ర కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ళు, పరిపాలన సంబంధిత నిబంధనల నిర్వహణ... ఇవన్నీ ప్రజలకు తక్షణం పరిష్కారం కావాల్సిన అవసరాలు. ఇటీవల బిల్లుల ఆమోదంపై రాష్ట్రపతికి, గవర్నర్లకు కాలపరిమితిని సూచిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఇది కొత్త ఆలోచన కాదు. హోంమంత్రిత్వ శాఖ మార్గదర్శకాల్లోనే ఉంది. హోంమంత్రిత్వ శాఖే సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ విచారణలో బిల్లుల ఆమోదంపై గడువును నిర్ణయించాలని అన్నది. ?ఇప్పుడు మళ్లీ సుప్రీం తీర్పుపై వివరణ కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుప్రీంకోర్టుకు 14 ప్రశ్నలు సంధించారు. గడువు అవసరాన్ని ప్రభుత్వమే ఒప్పుకున్న తర్వాత మరలా ఆ గడువుకు సంబంధించిన తీర్పు మీదనే సుప్రీంకోర్టుకే 14 రెఫెరెన్స్‌లు ఎందుకు? అందుకోసం సుప్రీంకోర్టు ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇటూ అటూ లాయర్లు సుదీర్ఘ కాలం నడిపిస్తారు. చివరకు సుప్రీంకోర్టు ఏ నిర్ణయం తీసుకున్నా, “మాకిష్టం లేదు. మేం ఒప్పుకోం,” అనే అధికారం కేంద్ర ప్రభుత్వానికే ఉందని రాజ్యాంగంలోనే మనం రాసుకున్నాం. అలాంటప్పుడు ఇదంతా వృథా కాదా? 2024 ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో: “మేము కేవలం హోం మంత్రిత్వ శాఖ 2016లో జారీ చేసిన మెమొరండమ్ రూపంలోని మార్గదర్శకాలను అనుసరిస్తున్నాం, అవి మూడు నెలల గడువును సూచించాయి” అని పేర్కొంది. అంటే ఈ కాల పరిమితిని మొదట కేంద్ర ప్రభుత్వమే సూచించింది. అటువంటప్పుడు మళ్ళీ సుప్రీంకోర్టు విచారణ అవసరం ఎందుకు? భారత రాష్ట్రపతి దేశ పాలనలో రాజ్యాంగ అత్యున్నత పదవిలో ఉన్నారు. రాష్ట్రపతి ఎన్నిక కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు ఓటింగ్ చేస్తారు. దేశవ్యాప్తంగా అత్యంత విశాలమైన ప్రజాతంత్ర ప్రాతినిధ్యం కలిగి ఉంటుంది. అందుకే ఆ పదవికి గౌరవం. గవర్నర్లను రాష్ట్రపతి ద్వారా ప్రధానమంత్రి, మంత్రివర్గ సిఫార్సు మేరకు నియమిస్తారు. ఇది ఎన్నిక కాదు. వారు చేసే ఎంపిక. ఆయా రాష్ట్రాల్లో గవర్నర్లకు అత్యున్నత పరిపాలనాధికారాలు ఉంటాయి. వాటిని దుర్వినియోగం చేయకూడదు. బాధ్యతాయుతంగా పనిచేయాలి. కానీ ఇది జరగటం లేదు. ఇది కేవలం తమిళనాడు సమస్యేకాదు, ఎన్డీయేతర రాష్ట్రాలన్నిటిలోనూ ఈ సమస్య ఉంది. ఆర్టికల్ 200, 201లో కాల పరిమితులు లేకపోవటం తప్పుగా పరిగణించాల్సిన అవసరం లేదు. కానీ పరిపాలనలో సమయానుకూల నిర్ణయాలు కీలకం. గవర్నర్లు ఈ బాధ్యతను విస్మరించరాదు. తాము సంప్రదాయ పరిపాలనా




అధికారం కలిగినప్పటికీ, నిర్ణయాలు ఆలస్యం చేయకూడదు. సుప్రీంకోర్టు తీర్పు అందరు గవర్నర్లకు వర్తిస్తుంది. గవర్నర్ ముఖ్యమంత్రుల మధ్య ప్రతి రాష్ట్రంలోనూ గొడవ ఉండదు. కేంద్రంలో రాష్ట్రాల్లో వేరే పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఈ ఆలస్యాలు కావాలని చేస్తున్నట్టు కనపడుతూనే ఉంది. ఈ కారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేసుకోలేక పరిపాలన స్తంభించిపోతున్నది. తమిళనాడు వెర్సస్ గవర్నర్ ఆఫ్ తమిళనాడు (2025) కేసులో గవర్నర్ ‘పాకెట్ వీటో’ వాడుతున్నారని తీవ్ర విమర్శలు వచ్చాయి. ‘పాకెట్ వీటో’ అంటే బిల్లులను నిరవధికంగా పెండింగ్‌లో ఉంచటం. రాష్ట్రపతి వేసిన ఐదు కీలక ప్రశ్నలు ఇవే: 1) ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ అధికారాలు న్యాయపరంగా పరిశీలించదగినవేనా? 2) ఆర్టికల్ 361 ప్రకారం గవర్నర్/ రాష్ట్రపతి పూర్తిగా న్యాయ సమీక్షకు అతీతమా? 3) రాజ్యాంగ కాలపరిమితి లేకపోతే గవర్నర్ బిల్లుపై నిర్ణయం తీసుకోవడం ఏ విధంగా జరగాలి? 4) ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి చేసే నిర్ణయాలు న్యాయపరంగా సమీక్షించదగినవేనా? 5) ఆర్టికల్ 201 ప్రకారం బిల్లులపై రాష్ట్రపతికి గడువు విధించవచ్చా? ఉందనుకుంటే సుప్రీంకోర్టు గడువులు ఇవ్వవచ్చా? రకరకాల అనుమానాలు: 1) ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కి నిర్ణయాల విచక్షణాధికారాలు ఉన్నాయా? గవర్నర్ రాష్ట్ర కేబినెట్ సలహా మేరకే పనిచేయాలా? అప్పుడు రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహా తీసుకోవచ్చా? 2) ఆర్టికల్ 142 ప్రకారం కోర్టులు గవర్నర్/ రాష్ట్రపతిని తొలగించే ఆదేశాలు ఇవ్వగలవా? 3) గవర్నర్ అంగీకారం లేకుండా రాష్ట్ర శాసనసభ ఆమోదించిన చట్టం చట్టబద్ధమా? 4) ఈ అంశంపైన ఆర్టికల్ 145(3) ప్రకారం కనీసం ఐదుగురు న్యాయమూర్తులతో రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయాల్సిన అవసరముందా? 5) ఆర్టికల్ 131 ప్రకారం ఒరిజినల్ సూట్ లేకుండా కేంద్రం రాష్ట్రాల మధ్య విభేదాలను సుప్రీంకోర్టు పరిష్కరించగలదా? న్యాయమూర్తి పార్థివాలా అభిప్రాయం ప్రకారం గవర్నర్‌కు ఒక బిల్లు వచ్చాక... మూడు మార్గాలు మాత్రమే ఉంటాయి. ఒకసారి బిల్లు తిరిగి శాసనసభకి పంపి, అదే రూపంలో తిరిగి వస్తే రాష్ట్రపతికి పంపించే హక్కు గవర్నర్‌కు ఉండదు. ఆయన సూచనల మేరకే మార్పులు జరిగితే తప్ప. గవర్నర్ లేదా రాష్ట్రపతి బిల్లులపై జాప్యం చేస్తే ఆ ప్రభుత్వాలు కోర్టులో మాండమస్ రిట్ వేయవచ్చు. బిల్లుల ఆమోదంపై సుప్రీంకోర్టు తీర్పు దిశను సూచించినప్పటికీ, తుది స్పష్టత కోసం రాజ్యాంగ ధర్మాసనం అవసరమే. కానీ ఆర్టికల్ 143 ప్రకారం, సుప్రీంకోర్టు ఇచ్చే సలహాను ప్రభుత్వం పాటించాల్సిన అవసరం లేదు. ఈలోగా మంత్రిత్వ శాఖల ఆమోదానికి పంపిన బోలెడు బిల్లులు ఎక్కడివక్కడే ఆగిపోతాయి. ఇది ప్రజల పాలనపై హక్కును దారుణంగా ఉల్లంఘించటమే.

# సత్యాసత్యాలుజి




పాకిస్తాన్‌పై భారత్ చేసిన దాడిలో భారత వైమానికదళానికి కూడా నష్టం జరిగిందని చౌహాన్ ఒప్పుకున్నారు. విమానాలు కోల్పోయిన విషయంపై స్పష్టత ఇవ్వకపోయినా, వ్యూహాలను మెరుగుపరచామంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌పై ఇటీవల జరిపిన దాడిలో భారత వైమానికదళానికి కూడా నష్టం వాటిల్లిందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ అంగీకరించారు. భారత్‌కు చెందిన ఆరువిమానాలను కూల్చేశానని పాకిస్థాన్ చెప్పడం శుద్ధ అబద్ధమని అంటూనే, ఎన్ని విమానాలను భారత్ కోల్పోయిందో ఇదమిత్థంగా చెప్పకుండా త్రిదళాధిపతి ఈ యుద్ధానికి సంబంధించి కొన్ని వ్యాఖ్యలు చేశారు. విమానాలు కోల్పోవడం కంటే, ఎందుకు, ఎలా జరిగిందన్న కారణాలు తెలుసుకోవడం ముఖ్యం కనుక, వ్యూహాత్మక తప్పిదాలను సరిదిద్దుకొని, వ్యూహాలను మెరుగుపరుచుకొని అమలు చేశామని అన్నారాయన. ఆదిలో వేసిన ఈ తప్పుటడుగులవల్ల ఒనగూరిన నష్టమెంతో చెప్పలేదు కానీ, సరిదిద్దుకున్న అనంతరం పాకిస్థాన్‌ను అద్భుతంగా దెబ్బతీయగలిగామన్నారు. ఎంతో కచ్చితత్వంతో పాక్ స్థావరాలపై దాడులు చేయడంతో వాటిని ఆపాల్సిందిగా ఆ దేశం ప్రాధేయపడిందని ఆయన వివరించారు. చైనా చేయూతతో భారత్‌ను పాకిస్థాన్ గట్టిదెబ్బ కొట్టిందన్న ప్రచారం ఉధృతంగా జరిగిన నేపథ్యంలో, అసలు చైనా సమకూర్చిన రక్షణవ్యవస్థలు సరిగా పనిచేయనేలేదని కూడా ఆయన గాలి తీసేశారు. విపక్షాలకు చౌహాన్‌వ్యాఖ్యలు మంచి మందుగుండు సమకూర్చాయి. మోదీ సర్కారు దేశాన్ని తప్పుదోవపట్టిస్తున్నదనీ, గుట్టు విప్పడం లేదు, నిజం చెప్పడం లేదు అంటూ ఆదినుంచీ ఆగ్రహిస్తున్న విపక్షాలు ఇప్పుడు మళ్ళీ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను డిమాండ్ చేస్తున్నాయి. ఎన్ని విమానాలు?, ఏమిటవి అన్న ప్రశ్నలతో పాటు చాలా అనుమానాలు నివృత్తిచేసుకోవాలని, అమెరికా అధ్యక్షుడు ఒకటికి పదిసార్లు వాణిజ్యం బూచి చూపి తానే యుద్ధం ఆపానంటూ బల్లగుద్దుతున్న సంగతీ మాట్లాడుకోవాలని అవి అంటున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందంలో ఉన్నదేమిటో జనానికి తెలియనక్కరలేదా? అన్నది మంచిప్రశ్న. ఇప్పటివరకూ పొరుగుదేశం చెబుతున్న గొప్పలను, లెక్కలను సహజంగానే నమ్మకపోవడంతో పాటు, అంతర్జాతీయ మీడియానూ, రక్షణరంగ విశ్లేషణలను సైతం భారతీయులు అనుమానించారు. పాక్‌మీద ప్రేమతో పాశ్చాత్యదేశాలన్నీ అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని భావించారు. కానీ, యుద్ధం ముగిసిన మూడువారాల తరువాత చౌహాన్ చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యంతో పాటు కీలకమైన ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. యుద్ధం అన్నాక నష్టాలు సహజం అని అప్పట్లో ఎయిర్‌మార్షల్ భారతి, ఇప్పుడు చౌహాన్ ప్రత్యేకంగా ఉద్ఘాటించాల్సిన అవసరం ఏమీ లేదు. పోరాటంలో నెగ్గడంతో పాటు, పోగొట్టుకోవడం కూడా ఉంటుందని సామాన్యుడికి సైతం తెలుసు. అయితే, ఐదువిమానాలను కూల్చినట్టుగా పాక్ తొలిరోజునే చేసిన ప్రకటనను వమ్ముచేయడానికి కాబోలు, వాయుసేన పైలట్లందరూ సురక్షితంగా తిరిగివచ్చారని చెప్పి వైమానిక నష్టాలేమీ జరగలేదన్నట్టుగా ఎయిర్‌మార్షల్ దేశప్రజలకో అభిప్రాయాన్ని కలిగించారు. సరికొత్త ఒప్పందంతో, ఫ్రాన్స్‌నుంచి మరింత ఖరీదుకు కొనుక్కున్న రాఫెల్‌కు అప్రదిష్ట రాకూడదన్న జాగ్రత్త అందులో ఉండివుండవచ్చు. ఇప్పుడు సీడిఎస్ చౌహాన్ పాకిస్థాన్ అంటున్న స్థాయిలో కాకున్నా నష్టం అధికంగానే సంభవించిందని తేల్చేశారు. యుద్ధకాలంలో పాక్ పని అయిపోయిందంటూ ఎన్నిరకాల ప్రచారాలు జరిగాయో, అందులో బీజేపీ నాయకులు ఎంత ముందున్నారో అందరికీ తెలుసు. ఆ ఉద్వేగాల మధ్య, మరోపక్క పాకిస్థాన్ దీనికి ప్రతిగా, ప్రతీకారంగా మరింత విషప్రచారం సాగించిన నేపథ్యంలో, వాస్తవిక స్థితిని చెప్పడానికి సైన్యం కత్తిమీద సాముచేయాల్సివచ్చింది. అయితే, సత్యాన్ని దాచడంవల్లనో, అర్థసత్యాలు చెప్పడం వల్లనో అసత్యప్రచారాలను వమ్ముచేయడం సాధ్యంకాదు. దేశం కోసం ప్రాణాలకు తెగించిపోరాడే సైన్యానికి రాజకీయాలతో నిమిత్తం లేదు కనుక, ఉన్నదివున్నట్టు చెప్పడానికి ఏ దశలోనూ సందేహించనక్కరలేదు. ఈ యుద్ధంలో పాకిస్థాన్‌కు తీరని నష్టం చేశామని, ఉగ్రస్థావరాలను కుప్పకూల్చి ఒక కొత్త లక్ష్మణరేఖ గీశామన్నది వాస్తవం. జాగ్రత్తగానైనా కొన్ని నిజాలు విప్పినందుకు చౌహాన్‌ను అభినందించాల్సిందే. అయితే, మూడువారాల తరువాత కూడా అది 145కోట్లమంది దేశప్రజల సమక్షంలో గాక, కఠినమైన ప్రశ్నలు, విశ్లేషణలు ఎదుర్కొనే సందర్భంలో, ఒక విదేశీ వేదికమీద జరగడం కాస్తంత అసంతృప్తిని కలిగిస్తున్న మాట నిజం.

# సూర్యాపేట ఘటనలు ప్రభుత్వానికో హెచ్చరిక



సూర్యాపేటలో లింగ నిర్ధారణ పరీక్షలతో జరిగిన అమానవీయ ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. అనుమతులేని ఆసుపత్రులు, అవినీతిలో కూరుకుపోయిన అధికారుల వల్ల ఇద్దరి ప్రాణాలు నష్టపోయాయి. ఇటీవల సూర్యాపేటలో వెలుగుచూసిన వరుస ఘటనలతో రాష్ట్రం నివ్వెరపోయింది. ప్రభుత్వం నిషేధించినప్పటికీ ఓ స్కానింగ్ సెంటర్‌లో లింగ నిర్ధారణ పరీక్షలు జరిగాయి. మూడోసారీ ఆడపిల్లే పుట్టబోతోందని తెలిసి, నెలల గర్భవతిగా ఉన్న ఓ మహిళ అబార్షన్‌కు సిద్ధపడింది. కాసులకు కక్కుర్తిపడిన ఓ ఆర్‌ఎంపీ ఆమెను పట్టణంలో అనుమతుల్లేని ఓ ఆస్పత్రిలో చేర్పించాడు. సదరు ఆస్పత్రి నిర్వాకం వల్ల ఆ గర్భవతి మృతి చెందింది. ఇక్కడి వరకూ ఓ కథ. అంతకు కొద్దిరోజుల ముందు అదే సూర్యాపేటలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న ఓ స్కానింగ్ సెంటర్ వైద్యుడిని పోలీసులు అరెస్టు చేశారు. తర్వాత ఆ కేసు నుంచి తప్పించేందుకు నిందితుడిని స్థానిక డీఎస్పీ, సీఐ రూ.25 లక్షలు డిమాండ్ చేసి ఏసీబీకి పట్టుబడ్డారు! నిబంధనలను పాతరేసిన స్కానింగ్ సెంటర్, అనుమతులు లేని ఆసుపత్రి, సమాజాన్ని రక్షించాల్సిన పోలీసు అధికారులు అవినీతికి పాల్పడడం, ప్రాణాలను కాపాడాల్సిన వైద్యులు ప్రజల ప్రాణాలను హరించడం లాంటి అమానుష ఘటనలు సభ్య సమాజంలో అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న స్కానింగ్ సెంటర్లకు, ఆసుపత్రులకు అనుమతులు ఉన్నాయా? ఉంటే అవి నిబంధనలకు లోబడే పని చేస్తున్నాయా? ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యులకు సరైన అర్హతలు ఉన్నాయా? అనుమతులు లేని ఆసుపత్రులపై చర్యలు తీసుకోడానికి వైద్య ఆరోగ్యశాఖ ఎందుకు వెనుకాడుతోంది? అనుమతి లేని స్కానింగ్ సెంటర్ వ్యవహారంలో ఏసీబీకి పట్టుబడిన డీఎస్పీ, సీఐ వ్యవహారం బయటకు వచ్చిన వెంటనే వైద్య ఆరోగ్యశాఖ స్పందించి ఉండాల్సింది. అనుమతులు లేని స్కానింగ్ సెంటర్లు, ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుని ఉంటే ఈ అమానవీయ ఘటన జరిగేది కాదు. కేవలం వైద్య ఆరోగ్యశాఖ నిర్లక్ష్యం కారణంగానే రెండు ప్రాణాలు బలయ్యాయి. తల్లిని కోల్పోయిన ఇద్దరు అమ్మాయిల భవిష్యత్తుకు భరోసా ఎవరు? రాష్ట్రంలోని పలు నియోజకవర్గ కేంద్రాల్లో ఉన్న కొన్ని స్కానింగ్ సెంటర్లు, ఆసుపత్రులు గర్భస్థ లింగ నిర్ధారణ, పిండ విచ్ఛిన్న కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఇవి గ్రామస్థాయి వరకు దళారులను నియమించుకొని లింగ నిర్ధారణ పరీక్షలతో వేల కోట్ల రూపాయల వ్యాపారం చేస్తూ తల్లీ బిడ్డల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. మామూళ్లకు అలవాటుపడిన వైద్యాధికారులు సదరు ఆసుపత్రుల జోలికి వెళ్ళడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సూర్యాపేట ఘటనలను ఓ హెచ్చరికగా తీసుకుని స్కానింగ్ సెంటర్లు, ఆసుపత్రులపై వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖ నిరంతరం నిఘా పెట్టాలి. భ్రూణ హత్యల నిరోధక చట్టాన్ని అతిక్రమించిన వైద్యులను కఠినంగా శిక్షించాలి.

# ఆదిమ జాతుల అస్తిత్వ పెనుకేక




కెన్యాలో బ్రిటిష్ వలస పాలనకు, వలస పాలన అనంతరం పాలించిన స్వదేశీ పాలకుల దాష్టీకానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, చింతనాపరుడు, సామాజిక శాస్త్రవేత్త, విప్లవ రచయిత గూగీ వా థియాంగో మే 28న అమెరికా లోని జార్జియాలో కన్ను మూసాడు. ఐరోపా కేంద్రీకృత చర్చల ఆధిపత్య... కెన్యాలో బ్రిటిష్ వలస పాలనకు, వలస పాలన అనంతరం పాలించిన స్వదేశీ పాలకుల దాష్టీకానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, చింతనాపరుడు, సామాజిక శాస్త్రవేత్త, విప్లవ రచయిత గూగీ వా థియాంగో మే 28న అమెరికా లోని జార్జియాలో కన్ను మూసాడు. ఐరోపా కేంద్రీకృత చర్చల ఆధిపత్య ధోరణులను తమ రచనలతో, మేధా సంపత్తితో తుత్తునియలు చేసిన వారిలో ఎడ్వర్డ్ సయీద్, గూగీ వా థియాంగో ముందు వరసలో ఉంటారు. సయీద్ 1935లో పాలస్తీనాలో, గూగీ 1938లో కెన్యాలో పుట్టారు. విషాదం ఏమిటంటే, ఇద్దరూ పుట్టిన నేల మీద రక్షణ లేక, దశాబ్దాలపాటు ప్రవాసులు గానే బతికారు. ‘ఓరియంటలిజం’ రచనతో ఎడ్వర్డ్ సయీద్‌బీ ‘డీకాలనైజింగ్ ద మైండ్’, ‘మూవింగ్ ద సెంటర్’ రచనలతో గూగీ తమవైన మేధా తాత్విక మార్గాల్ని రహదారులుగా వేసారు. ఈ ఇద్దరి ప్రస్తావనా లేకుండా ఆధునిక సామాజిక శాస్త్రాలు అసంపూర్ణం. మూల వాసుల మౌఖిక గాథలను పారవశ్యంతో ప్రపంచ యవనిక మీద నిలబెట్టిన సాహసి గూగీ. తండ్రి థియాంగో ‘గికుయు’ తెగకు చెందిన ఒక విస్తాపితుడు, ఇద్దరు అన్నలు 1950ల్లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన మౌ మౌ సాయుధ పోరాటంలో అమరులు. గూగీ బాల్యం ఈ సాయుధ పోరాటం నేపథ్యంగా గడిస్తే, యవ్వనం స్వీయపాలన వచ్చాక కొనసాగిన నియంతల పాలన నేపథ్యంగా గడిచింది. ఆంగ్ల సాహిత్యం చదువుకుని నైరోబి విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా వృత్తి జీవితం మొదలుపెట్టాడు. అధ్యాపకుడిగా ఉన్న కాలంలోనే ఆయనపై రాజ్యం కన్నెర్ర చేసింది. దీనికి కారణం వలస పాలన అనంతరం కెన్యా పాలకుల దాష్టీకాలపై ఆయన చేసిన రచనలు. మొదట ‘జేమ్స్ గూగీ’ పేరుతో ఇంగ్లీషులో రచనలు చేసిన గూగీ తదనంతరం కాలంలో వలసవాద చిహ్నమైన ‘జేమ్స్’ను తన పేరు నుండి తొలగించుకున్నాడు. ఇంగ్లీషును వదిలి మాతృభాషలైన ‘గికుయు’, ‘స్వాహిలి’ భాషలలో రాయటం మొదలుపెట్టాడు. ఈ నిర్ణయం తోనే ఆయన సాహిత్య రాజకీయ కార్యాచరణ మొదలైంది. ఆ క్రమంలో స్థానిక భాషలకు మౌఖిక సాహిత్యం ఎంత ముఖ్యమో బలంగా వాదించాడు. ఒక దశలో ఇంగ్లీష్ డిపార్టుమెంటులను రద్దు చేయాలి అనేదాకా పోయాడు. పంతొమ్మిది వందల యాభైలలో సాయుధ రాజకీయాల తర్వాత, కెన్యా వలస పాలన నుంచి విముక్తం అయ్యాక, డెబ్బయ్యవ దశకంలో తన సహచర నాయకులు పాలకులుగా మారడం మూలంగా, గూగీ బలవంతపు ప్రవాసిగా మారాల్సి వచ్చింది. మాతృదేశాన్ని వదిలిన తర్వాత దశాబ్దాలపాటు ప్రవాసి గానే బతికాడు. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో తులనాత్మక సాహిత్యం %-% అనువాద విభాగానికి అధిపతిగా పనిచేశాడు. పూర్వీకులు వారసత్వంగా కాపాడుకున్న అపారమైన జానపథ కథలు, ఇతిహాసాలతోపాటు, కెన్యా సాయుధ పోరాటం భూమికగా పనిచేసిన గెరిల్లా వీరుల సాహస గాథలే గూగీ రచనల సారం. కెన్యా దేశంపై వలస పాలన తెచ్చిమోపిన ఆంగ్ల విద్య ఎలా స్థానిక భాషలను, సంస్కృతులను ధ్వంసం చేసిందో ఆయన ప్రతి రచన లోనూ చూడగలం. వలసవాద అణచివేతను ఆయనతోపాటు ఆయన సృష్టించిన పాత్రలూ ఎదుర్కోవటం ఒక విశేషం. ‘మాటిగిరి’ అనే నవలలో మాటిగిరి పాత్ర మీద పోలీసులు లుక్ అవుట్ నోటీసు కూడా ఇచ్చారు! ఆయన రచనల్లోని పాత్రలు కూడా పాలకులను వణికించాయంటే వాటి బలాన్ని, ప్రాసంగికతను అర్థం చేసుకోవచ్చు. ‘వీప్ నాట్, చైల్డ్’, ‘ద రివర్ బిట్వీన్’, ‘అ గ్రెన్ ఆఫ్ వీట్’, ‘పెటల్స్ ఆఫ్ ద బ్లడ్’, ‘డెవిల్ ఆన్ ద క్రాస్’, ‘మాటిగిరి’, ‘విజార్డ్ ఆఫ్ క్రౌ’ వంటి నవలలతో బాటు కథలు, నాటకాలు, ‘డి కాలనైజింగ్ ద మైండ్’, ‘పెన్ పాయింట్స్ అండ్ గన్ పాయింట్స్’, ‘బారెల్ ఆఫ్ పెన్’, ‘మూవింగ్ ద సెంటర్’ వంటి నాన్ ఫిక్షన్, జైలు డైరీ, యుద్ధకాలం నాటి జ్ఞాపకాలు... మొదలైనవి గూగీ ప్రసిద్ధ రచనలు. “చరిత్రలో భాష సంస్కృతులనేవి ప్రజల సామూహిక జ్ఞాపకాల నిధి” అంటాడు గూగీ. పూర్వీకులు వారసత్వ సంపదగా కాపాడుకుంటూ వచ్చిన ఆ నిధిని పాశ్చాత్య వలసవాదం, భాషా సామ్రాజ్యవాదం కబళిస్తున్నాయి అంటూ, ఆంగ్ల భాషా సాహిత్యాల స్థానే అంతరించిపోతున్న స్థానిక మూలవాసుల భాషలను అధ్యయనం చేయాలి అని బలంగా వాదించాడు. వలస వాదం తెచ్చిన క్రైస్తవ మతం, పాశ్చాత్య విద్య స్థానిక తెగల మధ్య ఎలాంటి అంతర్గత విభేదాలను, సాంస్కృతిక వైరుధ్యాలను పెంచి పోషిస్తున్నాయో, ఆ రెండు సమాజాల మధ్య పారుతున్న నది సజీవమైన జీవన విధానాన్ని ఎలా కాపాడుకుంటూ వస్తున్నదో ‘ద రివర్ బిట్వీన్’ నవలలో చూడగలం. ఇది కెన్యా దేశ కథ మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోతున్న జాతులు, వారి బాషా సంస్కృతుల వలపోత. ఈ ప్రపంచంలో నల్లవాడిని తెల్లవాడు, స్త్రీని పురుషుడు, కూలీని రైతు క్రమానుగతంగా దోపిడీ చేస్తున్నారుబీ వీరందరిలోనూ నల్ల జాతి స్త్రీ, వ్యవసాయ కూలీ అత్యంత వ్యవస్థీకృత హింసకు బలవుతున్నారు అంటాడు ‘విజార్డ్ ఆఫ్ క్రౌ’ నవలలో. ఇరవై తొమ్మిదేళ్ళ కిందట హైదరాబాద్‌లో అఖిల భారత విప్లవ సాంస్కృతిక సంస్థ జాతుల సమస్య మీద నిర్వహించిన సదస్సులో పాల్గొనటానికి గూగీ ఈ దేశం వచ్చాడు. హుస్నాబాద్‌లో అమరుల స్మృతిలో నిర్మించుకున్న ఆసియాలోనే అతిపెద్దదైన స్థూపాన్ని పారవశ్యంతో చూసాడు. “మీకు కనీసం అమరుల జ్ఞాపకాలను నిలబెట్టుకునే స్వేచ్ఛ అయినా ఉంది,” అని సంతోష పడ్డాడు. ఆనాటికే తాను కెన్యా విడిచి అమెరికాలో ప్రవాసిగా బ్రతుకుతున్న వైనాన్నీ, పుట్టిన నేల మీద ‘మౌ మౌ’ సాయుధ పోరాట కాలంలో ప్రాణాలను కోల్పోయిన సహచరులనూ యాది చేసుకున్నాడు. మళ్ళీ ఏడేళ్ళ క్రితం 2018లో హైదరాబాద్ వచ్చాడు. అప్పుడు తన బాల్య యాది చద్దిమూటను వెంట పెట్టుకుని వచ్చాడు. గూగీ కథ వింటుంటే బస్తర్ అడవుల్లోని ఆదివాసీ గూడేల్లో, తెలంగాణ మారుమూల పల్లెల్లో నీకూ నాకూ ఎదురైన ఆకలి, అవమానం, పీడన అంతా అద్దం ముందు నిలబడినట్టు ఉంటుంది.భాషా సామ్రాజ్య వాద పెత్తనం, యూరో సెంట్రిక్ ఆలోచనల శవ పేటికకు కొట్టిన మేకులు గూగీ రచనలు. స్వాభిమాన, ప్రతిఘటన పోరాటాలు ఉన్న ప్రతిచోటా ఆయన రచనలు అనువాదం అయ్యాయి. లక్షలాది అభిమానులకు, వేలాదిమంది పరిశోధకులకు కరదీపికగా మారాయి. ఆయన పరంపరకు వేలాదిమంది వారసుల పుట్టుకొచ్చారు. ఆయన స్ఫూర్తితో ఛిద్రమైన తమ మూలాలను, కోల్పోయిన పూర్వీకుల జాడలను అక్షరీకరిస్తున్నారు. అంతేకాదు, ఆయన నలుగురు పిల్లలు కూడా రచనలను ప్రచురించారు. ఆయన కొడుకు ముకోమా వా థియాంగో పేరు మోసిన అకడమిక్. ఆఫ్రికన్ నవలా వికాసం, అస్తిత్వ రాజకీయాల మీద సాధికారత కలిగిన బుద్ధిజీవి. “నిన్ను నీవు సజీవంగా ఉంచుకోవటానికి ప్రతిఘటన ఉత్తమమైన మార్గం. అన్యాయాన్ని తిరస్కరించటమనే చిన్నపాటి రూపంలోనైనా సరే ప్రతిఘటించాలి. నీ మార్గం సరైనదని నువ్వు నమ్మితే, నీ నమ్మకాలపై నువ్వు స్థిరంగా నిలబడితే, అవే నీ ఉనికిని కాపాడతాయి,” అని గూగీ బలంగా నమ్మాడు. ప్రపంచవ్యాప్తంగా పోరాడే జనుల పక్షాన తన రచనలను ఒక మద్దతు వాక్యంగా నిలబెట్టాడు. బాధిత స్వరంలో ఆయన రాజేసిన కొలిమి కెన్యన్ వాడల నుంచి బస్తర్ అడవుల దాకా సజీవం గానే ఉంది.



## భారత్‌కు మరో రెండు స్క్వాడ్రన్ల ఎస్-400

రష్యా ఉపరాయబారి రోమన్ బాబుష్కిన్ ప్రకారం 2025-26 నాటికి మిగిలిన రెండు ఎస్-400 స్క్వాడ్రన్లు భారత్‌కు అందజేయబడతాయి. ఇటీవల జరిగిన భారత్-పాక్ ఘర్షణలలో ఎస్-400 వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసిందని ఆయన తెలిపారు. డ్రోన్లపై నియంత్రణ కోసం యాంటీ-డ్రోన్ సాంకేతికతను భారతదేశంతో రష్యా భాగస్వామ్యం విస్తరించే భాగంగా చర్చలు జరుగుతున్నాయి.

### వచ్చే ఏడాది నాటికి అందజేస్తాం

### రష్యా ఉప రాయబారి బాబుష్కిన్ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 2: ముందు అనుకున్న ప్రకారమే 2025-26 నాటికి మిగిలిన రెండు స్క్వాడ్రన్ల ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలను భారత్‌కు అందజేస్తామని.. భారత్‌లో రష్యా ఉప రాయబారి రోమన్ బాబుష్కిన్ స్పష్టం చేశారు. ఇటీవలి భారత్-పాకిస్థాన్ ఘర్షణల సందర్భంగా ఎస్-400 సమర్థవంతంగా పని చేసినట్లు తమకు తెలిసిందన్నారు. 543 కోట్ల డాలర్ల విలువైన ఐదు ఎస్-400 స్క్వాడ్రన్ల కొనుగోలుకు భారత్ 2018లో రష్యాతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పటికే మూడు స్క్వాడ్రన్లు భారత్‌కు చేరాయి. భారత్‌తో రక్షణ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు వీలుగా.. గగనతల రక్షణ వ్యవస్థలకు సంబంధించిన చర్చలను ముందుకు తీసుకెళ్లటానికి సిద్ధంగా ఉన్నామని బాబుష్కిన్ వెల్లడించారు. భారత్-పాక్ ఘర్షణలో డ్రోన్లను భారీఎత్తున వినియోగించటాన్ని గుర్తు చేస్తూ..

## తులసి దళాలు నమలవద్దు అనే ఆధ్యాత్మిక నమ్మకం వెనుక సైంటిఫిక్ రీజన్ ఏమిటంటే



తులసి అధ్యాత్మికంగానే కాదు ఆయుర్వేదంలో కూడా ప్రముఖ స్థానం ఉంది. తులసిలో అనేక ఔషధ గుణాలున్నాయి. దీంతో చాలా మంది ఉదయం ఖాళీ కడుపుతో తులసి ఆకులను నములుతారు. అయితే ఇలా చేయడం తప్పు. దంతాలు తులసి ఆకును తాకకూడదు. ఎందుకంటే ఇది చెడు రసాలను ఉత్పత్తి చేస్తుంది. ఇది శరీరంపై చాలా ప్రభావం చూపుతుంది. అందుకే తులసి నమలడానికి బదులుగా.. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం తులసిని ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం.. తులసి అన్ని వ్యాధులకు మందు. ఇది శారీరకంగా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఆధ్యాత్మికంగానే కాదు.. సైన్స్ దృక్కోణంలో కూడా తులసి మంచిది. తులసి పూజ వల్ల ఇంట్లో శాంతి, ఆనందం నెలకొంటాయి. అంతేకాదు తులసి ఆకులు ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. పిల్లలకు జలుబు, జ్వరం వచ్చినప్పుడు తులసి ఆకులను కషాయం రూపంలో ఇస్తారు. ఇది ఆరోగ్యానికి మంచిది. అందువల్ల తులసి ఆకులను ఉదయం ఖాళీ కడుపుతో తింటారు. అయితే ఈ అలవాటు వాస్తవంగా ఆరోగ్యానికి హానికరమని చెబుతున్నారు. వాస్తవంగా తులసి దళాలు ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. వీటిని నేరుగా దంతాలతో నమలడం మాత్రం మంచిది కాదు. తులసిని నమిలి తింటే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని చెబుతున్నారు. ఈ రోజు తులసి ఆకులను నేరుగా ఎందుకు నమల కూడదు? ఆరోగ్యం కోసం తులసి ఆకులను ఎలా తీసుకోవాలి తెలుసుకుందాం.. తులసి ఆకులను ఎందుకు నమలకూడదు? తులసి ఆకులు పాదరసం వంటి అంశాలను కలిగి ఉన్నాయి. కనుక వీటిని నోట్లో వేసుకుని నేరుగా దంతాలతో నమలడం నోటి ఆరోగ్యానికి హానికరం. ప్రతిరోజూ తులసిని నమలడం ప్రారంభించినప్పుడు.. ఈ అలవాటు నెమ్మదిగా దంతాల ఎనామిల్‌ను దెబ్బతీయడం ప్రారంభిస్తుంది. క్రమంగా దంతాలు సున్నితంగా మారుతాయి. దంతాలు బలహీనం అవుతాయి. అలాగే తులసి ఆకుల తేలికపాటి ఘాటు నోటిలో చికాకు, పుండ్లను కలిగిస్తుంది. తులసి ఆకులను ఎలా తీసుకోవాలంటే తులసి ఆకులను నమలడానికి బదులుగా.. తులసి ఆకులతో కషాయాలను లేదా తులసి ఆకుల సారాన్ని త్రాగాలి. తులసి ఆకులను నీటి నానబెట్టి తేనె కలిపి కూడా తినవచ్చు. ఇలా చేయడం వలన దంతాలకు హాని కలగదు. పైగా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందుతారు. తులసి మొక్క హిందువులకు పవిత్రమైన మొక్క. కనుక తులసి దళాలను కోసేందుకు కూడా కొన్ని నియమలున్నాయి. ఎప్పుడు బడితే అప్పుడు ఎలా బడితే అలా తులసి వినియోగం అశుభకరమైనదిగా పరిగణించబడుతుంది. తులసిని నమలడం కంటే, తులసి ఆకులను నీటిలో వేసుకుని తాగడం మంచిది. తులసిని నేరుగా పళ్ళతో కొరికరాదు అని హిందువుల నమ్మకం.

## బలంతో కాదు బుద్ధితో కొట్టండి.. ఎవర్నైనా ఓడించే బ్రెయిన్ పవర్ సీక్రెట్.. ఇవి పెంచుకోండి..



తెలివితేటలు పుట్టుకతోనే వస్తాయని చాలామంది నమ్ముతారు. కానీ, అది నిజం కాదు! మీ రోజువారీ అలవాట్లు మెదడు పనితీరుపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. సరైన జీవనశైలి, నిరంతర అభ్యాసంతో ఎవరైనా తమ ఐక్యూ (తెలివితేటలు) పెంచుకోవచ్చు. తెలివితేటలే సమాజంలో మిమ్మల్ని ప్రత్యేకంగా నిలబెడుతుంటాయి. మీ మెదడును చురుకుగా మార్చి, తెలివిని పెంచే కొన్ని రహస్యాలు ఇక్కడ ఉన్నాయి. అవేంటో తెలుసుకుందామా? తెలివైన వారు పుట్టుకతోనే అలా ఉంటారని చాలామంది అనుకుంటారు. కానీ, అది నిజం కాదు. రోజువారీ అలవాట్లు మెదడు పనితీరును గణనీయంగా ప్రభావితం చేస్తాయి. నిరంతర అభ్యాసం, సరైన జీవనశైలితో ఎవరైనా తమ ఐక్యూను పెంచుకోవచ్చు. మీ మెదడును చురుకుగా మార్చి, తెలివిని పెంచే కొన్ని రహస్యాలు ఇక్కడ ఉన్నాయి:

**1. కొత్త విషయాలు నేర్చుకోండి:**

ప్రతిరోజు ఏదో ఒక కొత్త విషయం నేర్చుకోవాలి. అది కొత్త భాష కావచ్చు, సంగీత వాయిద్యం నేర్చుకోవడం కావచ్చు, లేదా ఒక పుస్తకం చదవడం కావచ్చు. నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవడం వల్ల మెదడులో కొత్త న్యూరల్ మార్గాలు ఏర్పడతాయి. ఇది మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది.

**2. తగినంత నిద్ర పొందండి:**

మెదడు ఆరోగ్యానికి నిద్ర చాలా ముఖ్యం. తగినంత నిద్ర లేకపోతే, మెదడు అలసిపోతుంది, ఏకాగ్రత తగ్గుతుంది. ప్రతిరోజు 7-8 గంటలు నిద్రపోవడం వల్ల మెదడుకు విశ్రాంతి దొరుకుతుంది, మరుసటి రోజు చురుకుగా పనిచేస్తుంది.

**3. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి:**

శారీరక వ్యాయామం మెదడు ఆరోగ్యానికి కూడా చాలా ముఖ్యం. వ్యాయామం రక్త ప్రసరణను పెంచుతుంది. మెదడుకు ఆక్సిజన్, పోషకాలు సరిగా అందుతాయి. ఇది మెదడు కణాల పెరుగుదలకు, జ్ఞాపకశక్తి మెరుగుదలకు సాయపడుతుంది.

**4. పజిల్స్, మెదడు ఆటలు ఆడండి:**

సుడోకు, క్రాస్‌వర్డ్ పజిల్స్, చెస్ లాంటి మెదడు ఆటలు మెదడుకు వ్యాయామం. ఇవి సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని, విశ్లేషణాత్మక ఆలోచనను మెరుగుపరుస్తాయి.

**5. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి:**

మీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ప్రొటీన్లు ఉండాలి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ (చేపలు, గింజలు), యాంటీఆక్సిడెంట్లు (బెర్రీలు, ఆకుపచ్చ కూరగాయలు) మెదడు ఆరోగ్యానికి చాలా మంచివి.

**6. ఒత్తిడిని తగ్గించుకోండి:**

దీర్ఘకాలిక ఒత్తిడి మెదడుపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ధ్యానం, యోగా, శ్వాస వ్యాయామాలు వంటివి ఒత్తిడిని తగ్గించి, మెదడును ప్రశాంతంగా ఉంచడానికి సాయపడతాయి.

**7. సామాజికంగా కలవండి:**


స్నేహితులు, కుటుంబ సభ్యులతో సమయం గడపడం, సామాజిక కార్యక్రమాలలో పాల్గొనడం మెదడుకు ఉత్తేజాన్ని ఇస్తుంది. ఇతరులతో సంభాషించడం వల్ల కొత్త ఆలోచనలు, దృక్కోణాలు అలవడతాయి.

**8. కొత్త నైపుణ్యాలు నేర్చుకోండి:**

ఏదైనా కొత్త నైపుణ్యాన్ని నేర్చుకోవాలి. అది వంట కావచ్చు, పెయింటింగ్ కావచ్చు, లేదా ఒక కొత్త ప్రోగ్రామింగ్ భాష కావచ్చు. కొత్త నైపుణ్యాలు మెదడులోని వివిధ భాగాలను చురుకుగా చేస్తాయి. ఈ అలవాట్లను మీ దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా, మీరు మీ ఐక్యూను పెంచుకోవడమే కాకుండా, మెరుగైన మానసిక ఆరోగ్యంతో జీవించగలరు.

### మీకు ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా?

# మూత్రపిండాల సమస్య కావచ్చు!



మూత్రపిండాలు దెబ్బతినడం వల్ల శరీరంలో చర్మ సమస్యలు కూడా కనిపిస్తాయి. చర్మం పొడిగా లేదా దురదగా మారవచ్చు. ఈ సమస్య ఉదయం పూట ఎక్కువగా అనిపించవచ్చు. ఎందుకంటే మూత్రపిండాలు శరీరంలోని ఖనిజాల సమతుల్యతను కాపాడుతాయి. ఉదయం నిద్ర లేవగానే.. మూత్రపిండాలు రక్తాన్ని శుద్ధి చేయడమే కాకుండా, అవసరమైన పోషకాల సమతుల్యతను కూడా కాపాడుతాయి. కానీ కొన్నిసార్లు శరీరంలోని ఈ ముఖ్యమైన అవయవం ఇబ్బంది పడుతూ ఉంటుంది. కానీ దాని నష్టం సంకేతాలను మనం అర్థం చేసుకోలేము. ఈ నిర్లక్ష్యం ప్రమాదకరం కావచ్చు. ఆ సంకేతాలు ఏమిటి? మన మూత్రపిండాల ఆరోగ్యం గురించి మనం అప్రమత్తంగా ఉండాలి.

**ముఖం మీద వాపు:**

ఉదయం నిద్ర లేచిన తర్వాత మీ కళ్ళ చుట్టూ, మీ ముఖం మీద వాపు కనిపిస్తే, అది మూత్రపిండాల దెబ్బతింటుందని హెచ్చరిక కావచ్చు. మూత్రపిండాలు శరీరంలో సోడియం, ద్రవం సమతుల్యతను నియంత్రిస్తాయి. అవి సరిగ్గా పనిచేయలేనప్పుడు కణజాలాలలో ద్రవం పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. ఇది వాపుకు కారణమవుతుంది.

**మూత్రంలో నురుగు**

ఉదయం నిద్ర లేచిన తర్వాత మూత్రం నురుగుగా ఉంటే, అది మూత్రపిండాలు దెబ్బతిన్నాయనడానికి సంకేతం కావచ్చు. శరీరంలో అవసరమైన ప్రోటీన్లను నిర్వహిస్తూనే మూత్రపిండాలు వ్యర్థాలను తొలగిస్తాయి. కానీ మూత్రపిండాలు సరిగ్గా పనిచేయలేనప్పుడు ప్రోటీన్ లీక్ కావడం ప్రారంభమవుతుంది. ఇది ఈ సమస్యకు దారితీస్తుంది.

**ఉదయం అలసిపోయినట్లు అనిపిస్తుంది**

ఉదయం నిద్ర లేచిన తర్వాత శరీరం అలసిపోయినట్లు అనిపిస్తే, అది మూత్రపిండాలు దెబ్బతింటున్నాయనే హెచ్చరిక కావచ్చు. మూత్రపిండాలు శరీరం నుండి విషాన్ని తొలగిస్తాయి. కానీ మూత్రపిండాలు సరిగ్గా పనిచేయనప్పుడు ఈ విషపదార్థాలు రక్తంలో పేరుకుపోవడం ప్రారంభిస్తాయి. దీని కారణంగా అలసట, ఏకాగ్రత పెట్టడంలో ఇబ్బంది మొదలైనవి అనుభూతి చెందుతాయి.

**చర్మం పొడిబారడం, దురద**

మూత్రపిండాలు దెబ్బతినడం వల్ల శరీరంలో చర్మ సమస్యలు కూడా కనిపిస్తాయి. చర్మం పొడిగా లేదా దురదగా మారవచ్చు. ఈ సమస్య ఉదయం పూట ఎక్కువగా అనిపించవచ్చు. ఎందుకంటే మూత్రపిండాలు శరీరంలోని ఖనిజాల సమతుల్యతను కాపాడుతాయి. మురికిని తొలగిస్తాయి. కానీ మూత్రపిండాల పనితీరు దెబ్బతినడం వల్ల శరీరంలోని ఈ రెండు మూలకాల సమతుల్యత చెదిరిపోతుంది.

**దుర్వాసనజి**

ఉదయం నిద్ర లేవగానే దుర్వాసన రావడం కూడా మూత్రపిండాల సమస్యను సూచిస్తుంది. మూత్రపిండాల పనితీరు సరిగా లేకపోవడం వల్ల, రక్తంలో టాక్సిన్స్ పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. ఇది దుర్వాసనకు దారితీస్తుంది. ఈ పరిస్థితిని యురేమిక్ ఫ్యాట్ అంటారు.

**మూత్రంలో రక్తం**

మూత్రంలో రక్తం చూసి ప్రజలు తరచుగా భయపడతారు. కానీ ఇది మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ లేదా మూత్రపిండాల రాళ్ల వల్ల సంభవించవచ్చు. అయితే, నొప్పి లేకుండా మూత్రంలో రక్తస్రావం అనేది మూత్రపిండ కణ క్యాన్సర్ లేదా మూత్రాశయ క్యాన్సర్ అనే ప్రాణాంతక వ్యాధికి సంకేతం కావచ్చు.

**ఆకలి లేకపోవడం, అలసట**

ఆకలి లేకపోవడం, అలసట సాధారణ లక్షణాలు. కానీ రోగి మూత్రపిండాల వ్యాధి ముదిరిన దశలో ఉన్నప్పుడు ఈ లక్షణాలు కనిపించవచ్చు. ఇది రక్తహీనత పరిస్థితి కారణంగా జరుగుతుంది.

### గుమ్మడి విత్తనాలు ఆరోగ్యానికి మంచివే..

# కానీ వీరికి మాత్రం విషంతో సమానం! బీకేర్ ఫుల్..




గుమ్మడి గింజలను క్రమం తప్పకుండా ఆహారంలో తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఈ విత్తనాలలో విటమిన్ ఎ, ఫైబర్, ఐరన్, కాల్షియం, బి2, ఫోలేట్, బీటా-కెరోటిన్, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. కాబట్టి వీటిని క్రమం.. గుమ్మడికాయ గింజలు ఆరోగ్య ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. వీటిని క్రమం తప్పకుండా ఆహారంలో తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఈ విత్తనాలలో విటమిన్ ఎ, ఫైబర్, ఐరన్, కాల్షియం, బి2, ఫోలేట్, బీటా-కెరోటిన్, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. కాబట్టి వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. కానీ మంచిదికదాని అతిగా తీసుకుంటే అమృతం కూడా విషంగా మారుతుందని మీరు వినే ఉంటారు. ఈ విషయంలో గుమ్మడికాయ గింజలకు ఎలాంటి మినహాయింపులేదు. వీటిని ఎక్కువగా తినడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు వస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

**గుమ్మడి గింజల దుష్ప్రభావాలు ఇవే..**

ఆరోగ్యానికి మంచి చేసే గుమ్మడి గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వాటిని అధికంగా తినడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు సంభవిస్తాయని నిపుణులు అంటున్నారు. గుమ్మడి గింజలను అధికంగా తీసుకోవడం వల్ల కొంతమంది బరువు పెరిగే అవకాశం ఉంది. గుమ్మడి గింజలు తినడం వల్ల కొంతమందిలో అలెర్జీలు రావచ్చు. గుమ్మడి గింజల అలెర్జీ ఉంటే, వాటిని తీసుకోవడం తగ్గించడం మంచిది. ఈ విత్తనాలను అధికంగా తీసుకోవడం వల్ల తీవ్రమైన గొంతు నొప్పి, దగ్గు వస్తుంది. గుమ్మడికాయ గింజలను తరచుగా తీసుకోవడం వల్ల కొంతమందిలో రక్తపోటు తగ్గుతుంది. కాబట్టి ఇప్పటికే తక్కువ రక్తపోటుతో బాధపడుతున్నవారు వీటిని తినకపోవడమే మంచిది. గుమ్మడి గింజలను చిన్న పిల్లలకు ఇవ్వకూడదు. ఎందుకంటే ఈ విత్తనాలు పిల్లల గొంతులో చిక్కుకునే అవకాశం ఉంది. పెద్దలు కూడా దీన్ని సరిగ్గా నమిలి, తిని మింగాలి. గుమ్మడికాయ గింజలను సరిగ్గా తీసుకుంటేనే వాటి పూర్తి ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు అంటున్నారు. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల మంచి కంటే కీడే ఎక్కువ జరుగుతుంది. కాబట్టి వీటిని తీసుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. సలాడ్లు, గ్రానోలా బార్లు, స్మూతీస్ వంటి ఆహారాల్లో గుమ్మడికాయ గింజలను తీసుకోవచ్చు. వీటిని తేలికగా వేయించి కూడా తీసుకోవచ్చు. ఈ కంటెంట్ సాధారణ సమాచారం మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

### వెన్ను, నడుము నొప్పితో ఇబ్బంది పడుతున్నారా..

# రిలీఫ్ కోసం ఈ యోగాసనాలు ట్రై చేయండి



చాలా సార్లు బరువైన వస్తువులను ఎత్తడం లేదా కూర్చునే విధానంలో మార్పు వలన వెన్నునొప్పి సమస్య వస్తుంది. వాస్తవంగా చెప్పాలంటే ఈ రోజుల్లో ఈ సమస్య చాలా సర్వ సాధారణం అయిపోయింది. దీని కారణంగా ప్రజలు తమ రోజువారీ పనులు చేసుకోవడంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనుక వెన్నునొప్పి సమస్య నుంచి ఉపశమనం కోసం మీరు ఏ యోగాసనాలను ప్రయత్నించవచ్చో ఈ రోజు తెలుసుకుందాం.. రోజంతా ఆఫీసులో డెస్క్ దగ్గర కూర్చుని పని చేసే వ్యక్తులు తరచుగా వెన్నునొప్పితో బాధపడుతుంటారు. ఎందుకంటే రోజంతా కూర్చొని పని చేయడం వల్ల శరీరం కదలదు.. పైగా కూర్చునే భంగిమలో తేడా ఉండడం వలన వెన్నునొప్పి మొదలవుతుంది. కొన్నిసార్లు దీనికి కారణం బరువైన వస్తువులను ఎత్తడం కూడా కావచ్చు. అటువంటి పరిస్థితిలో యోగా సహాయం తీసుకోవడం వలన మంచి రిలీజ్ లభిస్తుంది. కొన్ని యోగాసనాలు మీ కండరాలను సడలించి నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా వెన్నెముక కూడా బలపడుతుంది. ఇది వెన్నునొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది. యోగా రక్త ప్రసరణను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. వెన్నునొప్పి నుంచి ఉపశమనం కలిగించే కొన్ని యోగాసనాల గురించి ఈ రోజు తెలుసుకుందాం.. భుజంగాసనం భుజంగాసనం చేయడానికి.. మీ పొట్టపై పడుకుని, మీ చేతులను మీ భుజాల దగ్గర ఉంచి, మీ శరీరాన్ని పైకి ఎత్తండి. ఈ యోగాసనాన్ని చేయడం వల్ల కండరాలు బలపడతాయి. వెన్నునొప్పి కూడా ఉపశమనం పొందుతుంది. ఈ ఆసనం ప్రతిరోజూ చేయడం వల్ల మీ శరీరం ఫిట్‌గా ఉంటుంది. శలభాసన ఈ ఆసనం వేయడానికి మీ పొట్టపై పడుకుని, మీ కాళ్ళు, ఛాతీ రెండింటినీ పైకి లేపండి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల మీ శరీరంలో ఫ్లెక్సిబిలిటీ వస్తుంది. వెన్నునొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ ఆసనం నడుము, వీపు, తొడల కండరాలను బలపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. శరీరంలో వశ్యతను పెంచడంలో సహాయపడుతుంది. బాలసనం బాలసనాన్ని చైల్డ్ పోజ్ అని కూడా అంటారు. దీని కోసం ముందుగా నేలపై మోకాళ్లపై కూర్చుని.. ఆపై మీ మోకాళ్లను కొద్దిగా బయటికి విస్తరించండి. మీ శరీరాన్ని ముందుకు వంచి మీ నుదిటిని నేలపై ఉంచండి. మీ చేతులను మీ తొడల దగ్గర ఉంచి ముందుకు చాపండి. ఈ యోగాసనాన్ని చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, వెన్నునొప్పి తగ్గుతుంది. తాడాసనం ఎత్తు పెరగని పిల్లలకు తాడాసనం చాలా మంచిదే అయినప్పటికీ.. మీ నడుములో నొప్పి ఎక్కువగా ఉంటే మీరు కూడా ఈ ఆసనం వేయవచ్చు. దీని కోసం నిటారుగా నిలబడి మీ రెండు చేతులను పైకి లేపండి. తుడుస్తున్నట్లు కల వస్తుందా.. దీని అర్థం ఏమిటో తెలిస్తే ఎగిరిగంతే ఆరోగ్యానికి మేలని తులసి ఆకులు నమిలేస్తున్నారా ఎంత ప్రమాదమో తెలుసా పంచ ముఖి ఆంజనేయస్వామిని ఇలా పూజించండి.. అపజయం మీ దరి చేరదు సృష్టిలో విచిత్రమైన సంఘటన పుట్టిన వెంటనే తల్లిని తినే జీవిఏమిటంటేశవాసన వెన్నునొప్పి నుంచి ఉపశమనం పొందడానికి ఇది సులభమైన మార్గం. దీని కోసం మీరు మీ వీపుపై నేరుగా పడుకుని.. మీ శరీరాన్ని పూర్తిగా వదులుగా ఉంచాలి. ఈ ఆసనం శరీరానికి, మనసుకు విశ్రాంతినిస్తుంది. ఇది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది

# నక్కతోక తొక్కిన డ్రాగన్ కంట్రీ.. బయటపడ్డ వెయ్యి టన్నుల బంగారం కొండ.. లెక్కలు చూస్తే



చైనా నక్క తోకను గట్టిగా తొక్కేసినట్లుంది. లేకపోతే.. 1000 టన్నుల బంగారు ఖనిజం లభించడం అంటే మాటలా? చైనాలో మరో భారీ బంగారు గని బయటపడటం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది. చైనా హునాన్ ప్రావిన్స్‌లోని పింగ్జియాంగ్ కౌంటీలో ఈ భారీ బంగారు గని ఉన్నట్టు హునాన్ ప్రావిన్స్ జియోలాజికల్ బ్యూరో ప్రకటించింది.చైనా నక్క తోకను గట్టిగా తొక్కేసినట్లుంది. లేకపోతే.. 1000 టన్నుల బంగారు ఖనిజం లభించడం అంటే మాటలా? చైనాలో మరో భారీ బంగారు గని బయటపడటం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది. చైనా హునాన్ ప్రావిన్స్‌లోని పింగ్జియాంగ్ కౌంటీలో ఈ భారీ బంగారు గని ఉన్నట్టు హునాన్ ప్రావిన్స్ జియోలాజికల్ బ్యూరో ప్రకటించింది. ఇప్పటికే ప్రపంచంలో అతిపెద్ద గోల్డ్?సరఫరాదారుగా ఉన్న చైనాకు మరో జాక్?పాట్ తగిలినట్లైంది. భూమి లోపల 2 కిలోమీటర్ల లోతులో దీన్ని గుర్తించారు. డ్రిల్?చేసిన అనేక రాళ్లను పరిశీలిస్తే బంగారం ఆనవాళ్లు ఉన్నట్లు తేలింది. ఒకే చోట 1000 టన్నులు ఉందని చెబుతున్నారు. పైగా.. ఈ బంగారం ప్యూర్ క్వాలిటీతో ఉంది అంటున్నారు. ఇందులో నిజం ఉండోచ్చు. ఎందుకంటే.. బంగారం మిగతా లోహాలతో కలవదు. విడిగానే ఉంటుంది. అది దాని ప్రత్యేక లక్షణం. అందువల్ల భూమిలో బంగారం దొరికితే, అది ప్యూర్ గానే ఉంటుంది. ఈ బంగారం విలువ రూ.7 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇప్పటివరకు అతిపెద్ద బంగారు గని రికార్డు సౌత్?ఆఫ్రికాలోని 'సౌత్? డీప్? మైన్'? పేరు మీద ఉంది. ఈ గనిలో 930 టన్నుల బంగారు నిల్వలు ఉన్నాయి. చైనాలో గుర్తించిన మైన్?ఈ రికార్డును బద్దలుగొట్టింది. ఓ అంచనా ప్రకారం.. 3 కిలోమీటర్ల పరిధిలో ఈ బంగారం ఉందట. ఏ దేశానికైనా బంగారం అతిపెద్ద శక్తిగా పరిగణిస్తారు. ఒక దేశం ఎంత బంగారం కలిగి ఉంటే అంత శక్తివంతంగా ఉంటుంది. ఇప్పటికే చైనా- ప్రపంచంలోనే అతిపెద్ద బంగారం సరఫరాదారు. నిజంగా ఇక్కడ అంచనాలకు అనుగుణంగా బంగారం లభిస్తే.. ప్రపంచం గోల్డ్ మార్కెట్ డ్రాగన్ కంట్రీ శాసించడం ఖాయమని మార్కెట్ నిపుణుల అంచనా. ఈ బంగారు గని ఆ దేశ ఆర్థిక వృద్ధిని పెంచుతుందని అందరూ భావిస్తున్నారు. చైనాలో కనిపించిన ఈ బంగారాన్ని ఎప్పటి లోగా వెలికి తీస్తారో చెప్పలేదు. అయితే.. ఇది అంత ఈజీగా అయ్యే పని మాత్రం కాదు. 2 కిలోమీటర్ల లోతు నుంచి బంగారాన్ని పైకి తేవాలంటే.. సంవత్సరాలు పడుగుతోంది. పైగా భారీ ఖర్చు అవుతోంది.

# మీరు ఎవరికైనా చెక్కు ఇస్తున్నారా? ఈ తప్పులు అస్సలు చేయకండి.. కొత్త నిబంధనలు!

అన్ని బ్యాంకులకు ఒకే ప్రక్రియ అమలు చేస్తారు. అంటే చెక్ బౌన్స్ కేసు ఏ బ్యాంకుకు సంబంధించినదైనా, అదే విధంగా చర్య తీసుకుంటారు. ఒక వ్యక్తి చెక్కు వరుసగా మూడుసార్లు బౌన్స్ అయితే, బ్యాంకు ఆ ఖాతాను కూడా స్తంభింపజేయవచ్చు.. చెక్ బౌన్స్‌కు సంబంధించిన విషయాలను తీవ్రంగా పరిగణించి, ప్రభుత్వం నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం, 1881లో పెద్ద మార్పులు చేసింది. ఇవి ఏప్రిల్ 1, 2025 నుండి అమల్లోకి వచ్చాయి. ఈ మార్పులు మోసాలను నిరోధించడం, చెల్లింపు వ్యవస్థను పారదర్శకంగా చేయడం, ఫిర్యాదులను త్వరగా పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ మార్పులు, ప్రజలపై వాటి ప్రభావం గురించి తెలుసుకుందాం. కొత్త చట్టం ప్రకారం.. చెక్ బౌన్స్ కేసులలో దోషికి ఇప్పుడు మునుపటి కంటే కఠినంగా శిక్ష ఉంటుంది. చట్టంలోని సెక్షన్ 138 ప్రకారం.. చెక్కు బౌన్స్ అయితే, నిందితుడికి రెండేళ్ల వరకు జైలు శిక్ష, చెక్కు మొత్తానికి రెండింతలు జరిమానా విధించవచ్చు.

**ఏటీఎంలో బటన్ రెండు సార్లు నొక్కితే పిన్ దొంగతనాన్ని నివారించవచ్చా?**


డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఈ యాప్‌ను ఆన్‌లో ఉంచండి.. చలాన్ పడదు!

ఇలా చేస్తే మీ మొబైల్ వర్షంలో ఎంత తడిసినా ఎలాంటి సమస్య ఉండదు!

ఇందులో ఒకేసారి ఇన్వెస్ట్ చేస్తే ఐదేళ్లలో రూ.22 లక్షలు..

బటన్ 2 సార్లు నొక్కితే %పా×చీ% దొంగతనాన్ని నివారించవచ్చా

దీనితో పాటు కోర్టులో పెండింగ్‌లో ఉన్న చెక్ బౌన్స్ కేసుల విచారణ కూడా గతంలో కంటే వేగంగా జరుగుతుంది. ఇలాంటి కేసులను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం డిజిటల్ ట్రాకింగ్ వ్యవస్థను కూడా అమలు చేసింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో కేసులను




విచారించిన తర్వాత నిర్ణయాలు కూడా త్వరగా తీసుకుంటున్నారు. గతంలో చెక్కు బౌన్స్ అయిన నెలలోపు ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేయాల్సి ఉండేది. ఇప్పుడు దానిని మూడు నెలలకు పొడిగించారు. అంటే ఫిర్యాదుదారుడు తన పక్షాన్ని ప్రదర్శించడానికి ఎక్కువ సమయం లభిస్తుంది. దీనితో పాటు, ఇప్పుడు చెక్ బౌన్స్‌కు సంబంధించిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో చేయవచ్చు. అలాగే డిజిటల్ ఆధారాలు కూడా గుర్తిస్తారు. దీనివల్ల ఫిర్యాదు చేయడం సులభం అవుతుంది. అన్ని బ్యాంకులకు ఒకే ప్రక్రియ అమలు చేస్తారు. అంటే చెక్ బౌన్స్ కేసు ఏ బ్యాంకుకు సంబంధించినదైనా, అదే విధంగా చర్య తీసుకుంటారు. ఒక వ్యక్తి చెక్కు వరుసగా మూడుసార్లు బౌన్స్ అయితే, బ్యాంకు ఆ ఖాతాను కూడా స్తంభింపజేయవచ్చు.

**ఇలా మిమ్మల్ని మీరు కాపాడుకోండి:**

చెక్ బౌన్స్ కాకుండా ఉండటానికి మీ ఖాతాలో తగినంత బ్యాలెన్స్ ఉంచుకోండి.

చెక్కుపై తేదీ, గ్రహీత పేరును సరిగ్గా పూరించండి.

మంచి నాణ్యత పెన్నును ఉపయోగించండి.

మీ బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండండి.

# రూ.5 లక్షలు జీతం ఉన్న ఈ భారతీయ యువతకు ఏడాదిలోపే రూ. 45 లక్షల వేతనంతో ఆఫర్



దేవేష్ పోస్ట్‌కి చాలా స్పందనలు వచ్చాయి. వాస్తవానికి ఇదంతా అసాధ్యం. ఆయన చెబుతున్నది కట్టుకథ అని చాలా మంది కామెంట్లు చేస్తున్నారు. దీని తరువాత దేవేష్ వరుస పోస్ట్‌లను పోస్ట్ చేశాడు. యువ ఉద్యోగార్థులకు కొన్ని సలహాలు ఇచ్చాడు. 'సలహా ఇచ్చేంత అనుభవం నాకు సాధారణంగా ఉద్యోగుల జీతాలు రెట్టింపు కావడానికి ఏడు నుంచి ఎనిమిది సంవత్సరాలు పడుతుంది. అయితే, ఢిల్లీకి చెందిన ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఒకే సంవత్సరంలో దాదాపు ఎనిమిది రెట్లు ఎక్కువ జీతం వచ్చే ఉద్యోగాన్ని పొందాడు. దీని గురించి ఆయన లో పోస్ట్ చేశారు. అది ఇప్పుడు వైరల్ అవుతోంది. ఆ పోస్ట్ ప్రకారం.. అతను ప్రస్తుతం సంవత్సరానికి రూ. 5.5 లక్షల జీతం సంపాదిస్తున్నాడు. కానీ ఇప్పుడు అతనికి రూ. 45 లక్షల జీతంతో ఉద్యోగ ఆఫర్ వచ్చింది. ఆ వ్యక్తి పేరే దేవేష్. జీతం కంటే పనిపై ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సలహా ఇస్తున్నాడు. "నేను ఒక సంవత్సరం క్రితం లో రూ. 5.5 లక్షల తో పూర్తికాల కెరీర్‌ను ప్రారంభించాను." ఇప్పుడు, ఒక సంవత్సరం లోపు నాకు నుండి రూ. 45 లక్షల విలువైన ఉద్యోగ ఆఫర్ వచ్చింది. "నాలాంటి మధ్యతరగతి వ్యక్తికి ఇది ఇప్పటికీ ఒక కల లాంటిది" అని దేవేష్ తన పోస్ట్‌లో రాశారు.

**డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఈ యాప్‌ను ఆన్‌లో ఉంచండి.. చలాన్ పడదు!**

ఇలా చేస్తే మీ మొబైల్ వర్షంలో ఎంత తడిసినా ఎలాంటి సమస్య ఉండదు!

ఇందులో ఒకేసారి ఇన్వెస్ట్ చేస్తే ఐదేళ్లలో రూ.22 లక్షలు..

బటన్ 2 సార్లు నొక్కితే దొంగతనాన్ని నివారించవచ్చా


దేవేష్ పోస్ట్‌కి చాలా స్పందనలు వచ్చాయి. వాస్తవానికి ఇదంతా అసాధ్యం. ఆయన చెబుతున్నది కట్టుకథ అని చాలా మంది కామెంట్లు చేస్తున్నారు. దీని తరువాత దేవేష్ వరుస పోస్ట్‌లను పోస్ట్ చేశాడు. యువ ఉద్యోగార్థులకు కొన్ని సలహాలు ఇచ్చాడు. 'సలహా ఇచ్చేంత అనుభవం నాకు లేకపోయినా, ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను.' మీ కెరీర్ ప్రారంభంలో డబ్బు కంటే పనికి ప్రాధాన్యత ఇవ్వండి. మీకు మంచి ప్యాకేజీ జాబ్ ఆఫర్ రాకపోయినా, తక్కువ జీతం వచ్చే ఉద్యోగం చేయండి. ఆపై పెద్ద ఎత్తుకు ఎదగండి.. మీరు ప్రొఫెషనల్ ప్రపంచంలోకి ప్రవేశించడం ముఖ్యం" అని దేవేష్ అన్నారు. "ఐదు నుండి ఆరు లక్షల రూపాయల ప్యాకేజీ పొందుతున్న వ్యక్తి 45 లక్షల రూపాయల జీతం ప్యాకేజీకి ఎలా వచ్చిందని చాలామంది ఆశ్చర్యపోతున్నారు." ప్రముఖ కంపెనీలలో బేసిక్ సాలరీ, ముందుగానే నిర్ణయించబడతాయి. ఆ కంపెనీలు మీ మునుపటి జీతంతో మీ వేతనాన్ని నిర్ణయించవు. అందరికీ ఒకే జీతం ఉంటుంది అని దేవేష్ వివరించాడు. దేవేష్ తన పోస్ట్‌లో పైన పేర్కొన్న అనేది మొదలైన టెక్నాలజీ కంపెనీలను సూచిస్తుంది.

# ఎస్ఐపీ ఇన్వెస్టర్లకు శుభవార్త.. ఈ టిప్స్‌తో ఆపద వేళ ఆర్థిక భరోసా

ప్రస్తుత రోజుల్లో పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో పెట్టుబడిదారుల ఆలోచనా విధానాలు కూడా మారుతున్నాయి. గతంలో స్థిర ఆదాయ పథకాలైన చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టేవారు. అయితే క్రమేపి సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ వంటి పథకాల్లో పెట్టుబడికి ఆసక్తి చూపతున్నారు. అయితే ఇలాంటి పథకాల వల్ల రాబడి బాగానే ఉన్నా అత్యవసర సమయాల్లో నగదు లిక్విడిటీ అనేది సమస్య మారుతుంది. ఈ నేపథ్యంలో ఎస్ఐపీ పెట్టుబడిదారులు అత్యవసర నిధి ఎలా సమకూర్చుకోవాలో? ఓ సారి తెలుసుకుందాం సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్స్‌లో పెట్టుబడి పెడుతూనే అత్యవసర నిధిని పునర్నిర్మించడం అనేది దీర్ఘకాలిక ఆర్థిక భరోసాకు చాలా అవసరమని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేస్తే ఊహించని ఖర్చుల వల్ల మీ పొదుపు ప్రయాణం ఆగకుండా ఉంటుందని చెబుతున్నారు. కొన్ని ఆలోచనాత్మక సర్దుబాట్లతో మీ పెట్టుబడి లక్ష్యాలను విచ్ఛిన్నం కాకుండా జాగ్రత్త పడవచ్చని చెబుతున్నారు. నెలకు రూ. 80,000 సంపాదించే పెట్టుబడిదారు%ఎఱ% నెలవారీ జీవన వ్యయాల కోసం రూ.60,000 కేటాయించి, రూ. 20,000 ఎస్ఐపీలో పెట్టుబడులకు వెళుతుంది. అయితే అనుకోని సందర్భంలో అవసరం వచ్చినప్పుడు కచ్చితంగా రూ.60 వేల నుంచే పొదుపు చేయాలని కానీ ఎస్ఐపీ పెట్టుబడిని విచ్ఛిన్నం చేయకూడదని చెబుతున్నారు. అలాగే రోజువారీ ఖర్చుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎస్ఐపీ పెట్టుబడిదారులు ఖర్చుల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? చూద్దాం.

**ఖర్చుల నివారణ**

మీ నెలవారీ రూ.60,000 ఖర్చుల్లో మళ్లీ ఎంత పొదుపు చేస్తామో? అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. భోజనం, వినోదం, ప్రీమియం సభ్యత్వాలు లేదా బ్రాండెడ్ కొనుగోళ్లకు నెలకు రూ.5,000 రూ.10,000 వరకు




ఖర్చు పెడతారని వీటి తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. ఈ సొమ్మును మీ అత్యవసర కార్పస్ వైపు పెట్టుబడి పెట్టాలని సూచిస్తున్నారు.

**బోనస్‌లుజి**

ఏదైనా వార్షిక బోనస్, బహుమతి డబ్బు, క్యాష్ బ్యాక్ లేదా సైడ్ గిగ్ల నుండి వచ్చే ఆదాయం నేరుగా అత్యవసర నిధిగా ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇలాంటి రాబడి అప్పుడప్పుడు ఉంటుంది కాబట్టి వాటిని జీవనశైలి మెరుగుదలలకు ఖర్చు చేయకూడదని స్పష్టం చేస్తున్నారు.

**నెలకు రూ. 10వేలతో రూ. 1.6 కోట్ల సంపద.. ఇదెలా సాధ్యం?**

పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్.. మళ్లీ తగ్గిన బంగారం ధర..తులం ఎంతంటే

కేవలం రూ.49కే అన్‌లిమిటెడ్ ఇంటర్నెట్.. ఈ చౌక ప్లాన్స్

ఆధార్ బయోమెట్రిక్ వివరాలను ఎలా లాక్ చేయాలి?.. సింపుల్ స్టెప్స్!

తాత్కాలిక ఎస్:పీ తగ్గింపు (హైబ్రిడ్ వ్యూహం)

ఖర్చులను తగ్గించడం కుదరని పక్షంలో మూడు నెలల పాటు ఎస్ఐపీల్లో విరాళాలలో తాత్కాలికంగా రూ. 5,000 తగ్గింపును పరిగణించండి. ఖర్చు పొదుపులో రూ. 10,000తో కలిపి, ఇది మీ అత్యవసర నిధికి నెలకు రూ. 15,000 కేటాయించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. ఈ నిధి ప్రాథమిక స్థాయికి (రూ. 30,000–రూ. 40,000) చేరుకున్న తర్వాత మీరు మీ పూర్తి ఎస్ఐపీ విరాళాలను తిరిగి ప్రారంభించవచ్చు. క్లిష్ట సమయాల్లో ఎస్ఐపీలను పాజ్ చేయడం వల్ల నష్టాలు తగ్గుతాయనే నమ్మకం ఒక "కల్పితకథ" అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# టాటా కెమికల్స్‌కు చంద్రశేఖరన్ రాజీనామా.. కారణం ఏంటో తెలుసా?




టాటా కెమికల్స్ బోర్డు నుంచి వైదొలగుతున్న ఎన్ చంద్రశేఖరన్ అనేక విషయాల్లో చరిత్ర సృష్టించారు. టాటా సన్స్ ఛైర్మన్‌గా ఆయన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. టాటా కుటుంబం వెలుపలి వ్యక్తి టాటా సన్స్ చైర్మన్ కావడం ఇదే తొలిసారి. టాటా సన్స్ అనేది టాటా గ్రూప్ నియంత్రణ సంస్థ టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ టాటా కెమికల్స్ బోర్డు డైరెక్టర్, ఛైర్మన్ పదవి నుంచి వైదొలిగారు. ఆయన మే 29న ఆ పదవి నుంచి వైదొలగనున్నారు. తన ఇతర బాధ్యతలను పేర్కొంటూ చంద్రశేఖరన్ టాటా కెమికల్స్‌లో ఉన్నత పదవికి రాజీనామా చేశారు. కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఆయన రాజీనామాను ధృవీకరించింది. "నా ప్రస్తుత, భవిష్యత్తు బాధ్యతలను దృష్టిలో ఉంచుకుని బోర్డు నుండి వైదొలగాలని నిర్ణయించుకున్నాను." టాటా కెమికల్స్ బోర్డు ఛైర్మన్‌గా నియమితుడవడం నా అదృష్టం. "నా పదవీకాలంలో నాకు లభించిన మద్దతు, భాగస్వామ్యానికి నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను" అని ఎన్ చంద్రశేఖరన్ బోర్డుకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

**ఏటీఎంలో బటన్ రెండు సార్లు నొక్కితే పిన్ దొంగతనాన్ని నివారించవచ్చా?**

**టాటా కెమికల్స్ కొత్త ఛైర్మన్‌గా ఎస్ పద్మనాభన్:**

ఎన్ చంద్రశేఖరన్ రాజీనామా చేయడంతో టాటా కెమికల్స్ కొత్త ఛైర్మన్‌గా ఎస్ పద్మనాభన్ నియమితులయ్యారు. మే 29 చంద్రశేఖరన్ చివరి పని దినం. మే 30 నుండి కొత్త ఛైర్మన్‌గా ఎస్. పద్మనాభన్ బాధ్యతలు స్వీకరిస్తారు. ప్రస్తుతం టాటా కెమికల్స్ డైరెక్టర్ల బోర్డు సభ్యుడిగా ఉన్న ఎస్. పద్మనాభన్ మే 30న బోర్డు ఛైర్మన్ అవుతారు. ఆయన టాటా కెమికల్స్ చైర్మన్ అవుతారు. మే 28 నుండి అమల్లోకి వచ్చేలా మోదన్ సాహా నియామకాన్ని కంపెనీ ఆమోదించింది. టాటా కెమికల్స్ బోర్డు నుంచి వైదొలగుతున్న ఎన్ చంద్రశేఖరన్ అనేక విషయాల్లో చరిత్ర సృష్టించారు. టాటా సన్స్ ఛైర్మన్‌గా ఆయన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. టాటా కుటుంబం వెలుపలి వ్యక్తి టాటా సన్స్ చైర్మన్ కావడం ఇదే తొలిసారి. టాటా సన్స్ అనేది టాటా గ్రూప్ నియంత్రణ సంస్థ. ఇది చాలా విస్తృతమైన వ్యాపారాలను కలిగి ఉంది. దీని అర్థం ఎన్ చంద్రశేఖరన్ మొత్తం టాటా గ్రూప్ కంపెనీలను నిర్వహించే స్థితిలో ఉన్నాడు. ఆయన 2017 నుండి ఆ ముఖ్యమైన పదవిలో ఉండటం నిజంగా గొప్ప విషయం.

# ఇందులో ఒకేసారి ఇన్వెస్ట్ చేస్తే ఐదేళ్లలో రూ.22 లక్షలు.. అద్భుతమైన ప్రభుత్వ స్కీమ్!



దేశంలోని ఏ పోస్టాఫీసులోనైనా కనీసం రూ.1,000 డిపాజిట్ చేయడం ద్వారా ఖాతాను తెరవవచ్చు. ఈ పథకం కాల వ్యవధి 5 ??సంవత్సరాలు. రేటు సవరణ కోసం ప్రతి త్రైమాసికంలో సమీక్షించబడే ఈ పొదుపు పథకం. ప్రస్తుతం సంవత్సరానికి.. గత 8-10 నెలలుగా స్టాక్ మార్కెట్ ఒడిదుడుకుల్లో ఉంది. ఈ కారణంగా చాలా మంది స్టాక్ మార్కెట్లో డబ్బు పెట్టుబడి పెట్టడానికి దూరంగా ఉన్నారు. వారి డబ్బు 100 శాతం సురక్షితంగా ఉన్న ప్రదేశాల కోసం చూస్తున్నారు. మీకు ప్రభుత్వం అటువంటి జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం గురించి తెలుసుకుందాం. దీనిలో మీరు కొన్ని లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టవచ్చు. అలాగే 5 సంవత్సరాలలో రూ. 22 లక్షల నిధిని సేకరించవచ్చు. దేశంలోని ఏ పోస్టాఫీసులోనైనా కనీసం రూ.1,000 డిపాజిట్ చేయడం ద్వారా ఖాతాను తెరవవచ్చు. ఈ పథకం కాల వ్యవధి 5 ??సంవత్సరాలు. రేటు సవరణ కోసం ప్రతి త్రైమాసికంలో సమీక్షించబడే ఈ పొదుపు పథకం. ప్రస్తుతం సంవత్సరానికి 7.7% రేటుతో వడ్డీని అందిస్తోంది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80% కింద రావడంతో డిపాజిటర్లకు పన్ను ప్రయోజనాలు కూడా లభిస్తాయి. పథకంలో పెట్టుబడికి గరిష్ట పరిమితి లేదు. కానీ పాత పన్ను విధానం ప్రకారం.. రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడిపై మాత్రమే పన్ను ప్రయోజనం లభిస్తుంది. అయితే %చీూజ% నుండి వచ్చే వడ్డీపై "ఇతర వనరుల నుండి వచ్చే ఆదాయం" అనే శీర్షిక కింద పన్ను విధిస్తారు. మొత్తం మీద పథకం పెట్టుబడి, పన్ను ఆదా అనే ద్వంద్వ ప్రయోజనంతో వస్తుంది. ఇండియా పోస్ట్ ప్రకారం.. పథకం 5 సంవత్సరాల కాలానికి 7.7% వార్షిక చక్రవడ్డీని అందిస్తుంది. మీరు 5 సంవత్సరాల తర్వాత కూడా పెట్టుబడిని కొనసాగించాలనుకుంటే పోస్టాఫీసు ద్వారా మీకు కొత్త సర్టిఫికేట్ అందిస్తారు.

**మీరు లో ఎంత పెట్టుబడి పెట్టవచ్చు?**

మీరు పథకంలో రూ. 100, రూ. 500, రూ. 1000, రూ. 5000, రూ. 10,000 లేదా అంతకంటే ఎక్కువ పెట్టుబడి పెట్టవచ్చు. ప్రభుత్వ పథకంలో డబ్బు పెట్టుబడి పెట్టడానికి ఎటువంటి పరిమితి లేదు. 5 సంవత్సరాలలో రూ. 22 లక్షల నిధిని సృష్టించడం గురించి సమాచారం తెలుసుకుందాం.

ఈ విధంగా మీరు రూ. 22 లక్షల నిధిని సృష్టించవచ్చు:

పథకంలో ఒకేసారి రూ. 15 లక్షలు పెట్టుబడి పెట్టండి.


ఈ పథకంలో మీరు 7.7% చొప్పున వార్షిక చక్రవడ్డీని పొందుతారు.

పథకంలో మీరు 5 సంవత్సరాలు మాత్రమే డబ్బు డిపాజిట్ చేయాలి.

మెచ్యూరిటీ సమయంలో మీకు రూ. 21,73,551 లభిస్తుంది.

మీరు లో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తే, మీకు రూ.6,73,551 వడ్డీ లభిస్తుంది.

# రిస్క్ తగ్గించుకునేందుకు బ్యాంకుల ఎత్తుగడ.. రుణం కావాలంటే హామీ ఉండాల్సిందే..!




ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న ఖర్చులు, అవసరాల నేపథ్యంలో లోన్ తీసుకోవడం అనేది సర్వసాధారణ విషయంగా మారింది. ఈ నేపథ్యంలో బ్యాంకులు, ఆర్థిక సంస్థలు వివిధ రకాల లోన్లను వినియోగదారులకు అందిస్తూ ఉంటాయి. కొన్ని రకాల లోన్లు ఎలాంటి హామీ లేకుండా ఇవ్వడంతో బ్యాంకులు నష్టపోయే పరిస్థితి కూడా ఉంది. కాబట్టి ఈ తరహా రిస్క్ తగ్గించుకునేందుకు బ్యాంకులు హామీ లేకుండా ఇచ్చే రుణాలను తగ్గిస్తున్నాయి. భారతీయ బ్యాంకులు అన్ సెక్యూర్డ్ క్రెడిట్‌కు గురికావడాన్ని తగ్గించుకుంటున్నందున షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, బంగారం, ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటి ఆర్థిక ఆస్తులపై సెక్యూర్డ్ రుణాలను అందించేందుకు మొగ్గు చూపుతున్నాయని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల వెల్లడైన బ్యాంకింగ్ రంగ డేటా ప్రకారం 2025 ఆర్థిక సంవత్సరంలో సెక్యూరిటీలపై రుణాలు 18 శాతం పెరిగాయి. బంగారు రుణాలు 103 శాతం పెరుగుదలతో రెట్టింపయ్యాయని పేర్కొన్నారు. ఈ పెరుగుదల పర్సనల్ లోన్స్ విషయంలో చాలా తక్కువగా ఉంది. పర్సనల్ లోన్స్ గతేడాది 20.7 శాతం నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 7.9 శాతానికి తగ్గింది. ఈ సెక్యూర్డ్ రుణాలు తరచుగా ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాలుగా పేర్కొంటూ ఉంటారు. అయితే ఈ రుణాలపై కూడా కొంత రిస్క్ ఉంటుంది. తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విలువ మార్కెట్ అస్థిరతతో హెచ్చుతగ్గులకు లోనవుతుంది. అయితే తాకట్టు పెట్టిన ఆస్తి విలువ తగ్గితే రుణగ్రహీతలు అదనపు ఆస్తులను తాకట్టు పెట్టాల్సి ఉంటుంది. లేకపోతే అదనపు మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. ఈ రెండు ఆప్షన్లు కుదరకపోతే జరిమానా వడ్డీ రేట్లను ఎదుర్కోవాలి. అయితే ఈ వడ్డీ ప్రామాణిక రేట్ల కంటే 3 శాతం పాయింట్లు ఎక్కువగా ఉంటుంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ లోన్-టు-వాల్యూను నియంత్రిస్తుంది (ఎల్టివి) అటువంటి రుణాలకు నిష్పత్తిగా పేర్కొంటారు. డీమ్యాట్ రూపంలో ఉన్న ఈక్విటీలు, ఈక్విటీ-ఆధారిత మ్యూచువల్ ఫండ్లకు పరిమితి 75 శాతంగా ఉంటుంది. భౌతిక రూపంలో ఉన్న షేర్లకు ఇది 50 శాతానికి తగ్గుతుంది.



## మహేశ్‌బాబుతో కలిసి పనిచేసినప్పుడు గిల్టీగా ఫీలయ్యా..


అతడు, సైనికుడు సినిమాల్లో సూపర్‌స్టార్ మహేశ్‌బాబు తో జోడీ కట్టింది హీరోయిన్ త్రిష నిజానికి ఈ బ్యూటీకి మహేశ్ సినీ ఇండస్ట్రీలోకి రాకముందే తెలుసు. వీరిద్దరూ చెన్నైలోనే కాలేజీ విద్య పూర్తి చేశారు. మ్యూచువల్ ఫ్రెండ్స్ ద్వారా మహేశ్, త్రిష మధ్య పరిచయం ఏర్పడింది. కానీ యాక్టర్స్ అవుతామని అస్సలు అనుకోలేదని గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. అదే ఇంటర్వ్యూలో మహేశ్ గురించి మరిన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.

**షూటింగ్ అయిపోగానే..**

త్రిష మాట్లాడుతూ.. మహేశ్ అద్భుతమైన నటుడు. నాకు ఇష్టమైన నటుల్లో ఆయన ఒకరు. పెద్ద స్టార్ అయినప్పటికీ తోటి నటులను ఎంతో గౌరవిస్తారు. చాలామందికి అది చేతకాదు. తను చాలా ప్రొఫెషనల్. చాలా హార్డ్‌వర్క్ చేస్తారు. నాకేమో.. షూటింగ్ అయిపోగానే అలసటతో త్వరగా ఇంటికి వెళ్లిపోదామనిపిస్తుంది. కానీ వేకువజామునే సెట్‌కు వచ్చిన మహేశ్ మాత్రం రాత్రి 10.30 గంటలవరకు అక్కడే ఉంటాడు. అలా ఆయనతో కలిసి పనిచేసేటప్పుడు గిల్టీగా ఫీలయ్యాను.

**ఎప్పుడూ మానిటర్ దగ్గరే..**

తను వానిటీ వ్యాన్‌కు వెళ్లగా నేనెప్పుడూ చూడలే దు. తన సీన్ షూట్ లేనప్పుడు కూడా.. మానిటర్ దగ్గరే కూర్చునేవారు అని చెప్పుకొచ్చిం ది. త్రిష చివరగా గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో నటించింది. మహేశ్‌బాబు సినిమా చేస్తున్నాడు. రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా చేస్తోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది.



## ముగ్గురు స్టార్స్ రిజెక్ట్ చేసిన కథతో హిట్టుకొట్టిన యంగ్ హీరో..

2013లో విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది ఓ సినిమా. చిన్న చిత్రంగా ఆడియన్స్ ముందుకు వచ్చి సంచలనం సృష్టించింది. అంతేకాదు.. తక్కువ సమయంలోనే ఆ మూవీ ప్రేక్షకుల హృదయాలను దోచుకుంది. అయితే ఆ చిత్రాన్ని ముగ్గురు స్టార్స్ రిజెక్ట్ చేశారు. చివరకు ఓ యంగ్ హీరో ఆ సినిమా చేసేందుకు ముందుకు వచ్చారు. కట్ చేస్తే ఆ మూవీ ఏకంగా 55 అవార్డులు గెలుచుకుంది. అందులో అతడి అద్భుతమైన నటనకు విమర్శకుల ప్రశంసలు వచ్చాయి. ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలుసా.. ? అదే భాగ్ మిల్కా భాగ్.. బాలీవుడ్ ఇండస్ట్రీలో సెన్సేషన్ అయిన మూవీ. రాకేష్ ఓం ప్రకాష్ మెహ్రా దర్శకత్వం వహించిన ఈ సినిమాను ప్రముఖ రన్నర్ మిల్కా సింగ్ జీవితం ఆధారంగా రూపొందించారు. ఇందులో ఫర్హాన్ అక్తర్ ప్రధాన పాత్ర పోషించారు. అయితే ఈ సినిమాను ఫర్హాన్ అక్తర్ కంటే ముందు బీటౌన్ ఇండస్ట్రీలో పాపులర్ అయిన అమిర్ ఖాన్, హృతిక్ రోషన్, రణవీర్ సింగ్ లకు వినిపించారు. కానీ ఈ ముగ్గురు బయోపిక్ సినిమాను చేసేందుకు ముందుకు రాలేదట. ఈ విషయాన్ని రాకేష్ ఓంప్రకాష్ మెహ్రా తన ఆత్మకథ 'ది స్ట్రేంజర్ ఇన్ ది మిర్రర్'లో రాసుకొచ్చారు. 'నేను ఈ కథను హృతిక్ రోషన్‌కి చెప్పాను. కానీ అప్పటికే అతడి చేతిలో క్రిష్ సినిమాలు ఒప్పుకోవడం వల్ల ఈ సినిమాకు నో చెప్పారు. ఆ తర్వాత నాతో కలిసి రంగ్ దే బసంతి సినిమా చేసిన అమిర్ ఖాన్ సైతం ఈ మూవీని రిజెక్ట్ చేశారు. అప్పుడు ఈ సినిమాకు రణవీర్ సింగ్ సరిపోతాడని అనుకున్నాను. కానీ అతడు కూడా ఈ సినిమాను వదిలేశాడు. కేవలం 15 నిమిషాలు కథ విన్న ఫర్హాన్ అక్తర్ మాత్రం వెంటనే ఒప్పుకున్నాడు" అంటూ రాసుకొచ్చారు. ఈ సినిమాను రూ. 30 కోట్ల బడ్జెట్‌తో నిర్మించగా బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా రూ.168 కోట్లు రాబట్టింది. అంతేకాకుండా ఈ సినిమాకు ఉత్తమ కొరియోగ్రఫీకి రెండు జాతీయ అవార్డులను గెలుచుకుంది. అలాగే . ఫర్హాన్ అక్తర్ ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్డును గెలుచుకున్నారు. నివేదికల ప్రకారం ఈ సినిమా మొత్తం 55 అవార్డులు గెలుచుకుందట. ప్రస్తుతం హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతుంది.


## కాజల్ ఫ్యామిలీ వెకేషన్.. ఏకంగా బికినీలో దర్శనమిచ్చిందిగా..!



కలువ కళ్ల సుందరి కాజల్ అగర్వాల్ పెళ్లైన తర్వాత సినిమాలు తగ్గించింది. పూర్తిగా తన సమయాన్ని ఫ్యామిలీకి కేటాయిస్తుంది. ఏదో అడపాదడపా మాత్రమే సినిమాలు చేస్తుంది. టాలీవుడ్‌తో పాటు అన్ని భాషల ఇండస్ట్రీలోనూ మంచి గుర్తింపు, గౌరవం దక్కించుకుంది కాజల్. పెళ్లి తర్వాత సినిమాల ఎంపిక మొదలుకుని అన్ని విధాలుగా హుందాగా వ్యవహరించడం, ఒక వివాహితగా బాధ్యతాయుతంగా ఉండడం చూడముచ్చటగా అనిపిస్తుంది. తల్లి అయినప్పటి నుండి అయితే కొడుకు ఆలనాపాలనా చూసుకుంటూ సరదాగా గడుపుతుంది. ఎక్కడికి వెళ్లిన కొడుకుని తీసుకొనే వెళుతుంది. తాజాగా కాజల్ అగర్వాల్ మాల్దీవ్ వెకేషన్‌ని ఎంజాయ్ చేస్తుంది. కుమారుడు, కొడుకుతో పాటు తన చెల్లి నిషా అగర్వాల్‌తో ఫుల్ చిల్ అవుతుంది. ఎప్పుడు లేని విధంగా ఈ సారి బికినీ వేసి కుర్రాళ్ల మతులు పోగొట్టింది. వైట్ కలర్ బికినీలో సూపర్ హాట్‌గా కనిపిస్తున్న కాజల్‌ని చూసి నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాజల్ చెల్లి నిషా అగర్వాల్ కూడా హీరోయిన్ అన్న విషయం తెలిసిందే. ఇద్దరు బికినీలో కనిపిస్తూ తెగ ముచ్చట్లు చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు. వారి పిక్స్ ఇప్పుడు వైరల్‌గా మారాయి. మొత్తానికి కాజల్ అగర్వాల్ తన మదర్ డ్యూటీని నిర్వర్తిస్తూనే ఎప్పటికప్పుడు కొడుకుతో ఉన్న ఫోటోలు, వీడియోలను షేర్ చేయడం ద్వారా మరింతగా ఫాలోవర్స్‌ను పెంచుకునే ప్రయత్నం చేస్తుంది. కాజల్ నటించిన కన్నప్ప సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఆ సినిమాలో గెస్ట్ పాత్రలో మాత్రమే కనిపిస్తుంది. ముందు ముందు సెకండ్ ఇన్నింగ్స్‌లో అక్కగా, అమ్మగా కాజల్ నటిస్తే కచ్చితంగా మరిన్ని ఆఫర్లు వచ్చే అవకాశం ఉంది. మరి కాజల్ అలా నటించేందుకు సిద్ధమేనా , లేకుంటే హీరోయిన్‌గానే మరికొన్నాళ్లు కొనసాగిస్తుందా చూడాలి. 2020లో పెళ్లి చేసుకున్న కాజల్ 2022 ఏప్రిల్ 19న కుమారుడు నీల్ కిచ్లూకి జన్మనిచ్చింది. ఇక అప్పటి నుండి కాజల్ అగర్వాల్ సినిమాలకి కాస్త దూరంగానే ఉంటుంది.

## బాక్సాఫీస్ వద్ద కుబేర.. వీకెండ్‌లో ఎన్ని కోట్లు వచ్చాయంటే?

ధనుశ్, నాగార్జున కీలక పాత్రల్లో వచ్చిన తాజా చిత్రం కుబేర. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన ఈ సినిమా.. బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. తొలిరోజే పాజిటివ్ టాక్ రావడంతో వసూళ్లపరంగా రాణిస్తోంది. ఈ మూవీకి ప్రపంచవ్యాప్తందా మూడు రోజుల్లోనే రూ.87 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. ఈ వసూళ్లతో ఈ వీకెండ్‌లో ప్రపంచవ్యాప్తంగా ఏకంగా తొమ్మిదో స్థానంలో నిలిచింది. హాలీవుడ్ హీరో డకోటా జాన్సన్ నటించిన మెటీరియలిస్ట్స్ మూవీని అధిగమించింది. ఇండియా వ్యాప్తంగా చూస్తే మూడు రోజుల్లో కుబేర మూవీ రూ.48.60 కోట్ల నికర వసూళ్లను సాధించింది. దేశవ్యాప్తంగా రూ. 57 గ్రాస్ కోట్ల వసూళ్లు రాబట్టింది. ఓవర్‌సీస్‌లో రూ.23 కోట్లకు పైగా వసూళ్లు రాగా.. ఓవరాల్‌గా రూ.80 కోట్లకు పైగా కలెక్షన్స్‌తో దూసుకెళ్తోంది. ఇదే జోరు కొనసాగితే త్వరలోనే నాగ చైతన్య చిత్రం తండేల్ రూ.88.25 కోట్ల వసూళ్లను అధిగమించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ చిత్రంలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించింది. బాలీవుడ్ నటుడు జిమ్ సర్భ్ ప్రధాన పాత్ర పోషించారు. మరోవైపు అదే రోజు విడుదలైన ఆమిర్ ఖాన్ నటించిన సితారే జమీన్ పర్ సినిమా రూ.88 కోట్ల కలెక్షన్స్ సాధించింది. ప్రపంచవ్యాప్తంగా విడుదలైన సినిమాలపరంగా చూస్తే హౌ టు ట్రైన్ యువర్ డ్రాగన్, 28 ఇయర్స్ లేటర్, ఎలియో వంటి చిత్రాలు ఈ జాబితాలో ముందంజలో ఉన్నాయి. బాలేరినా మూవీ సితారే జమీన్ పర్‌కు కాస్త దగ్గరగా ఉంది.



## నాగార్జున ఎవరి కాళ్లకు దండం పెట్టడు.. ఒక్క ఆయనకు మాత్రమే: చిరంజీవి



శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో వచ్చిన తాజా చిత్రం కుబేర. ఈ మూవీకి విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్ వస్తోంది. ధనుశ్ కీలక పాత్ర పోషించిన ఈ సినిమాలో టాలీవుడ్ కింగ్ నాగార్జున కూడా నటించారు. ఈ సినిమా సక్సెస్ కావడంతో మేకర్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. తాజాగా హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. నాగార్జున ఎవరి కాళ్లకు దండ పెట్టడు.. ఒక్క ఆయనకు తప్పా.. అని అన్నారు. మెగాస్టార్ మాట్లాడుతూ..'నాగార్జున ఎవరి కాళ్లకు దండం పెట్టడు.. ఒక్క ఆయన మీ నాన్నగారి( సునీల్ నారంగ్ తండ్రి నారాయణ్‌దాస్ నారంగ్) కాళ్లకు తప్పా. నాకు ఆయన అంతే ఇష్టం. ఆయన గౌరవాన్ని నిలబెడుతూ మీరిద్దరు కూడా వెళ్లడం చాలా గర్వంగా ఉంది. అంతేకాకుండా థర్డ్ జనరేషన్ జాన్వీ కూడా అదే బాటలో వెళ్తోంది. మళ్లీ మాతో సినిమా చేయొచ్చు కదా అని సునీల్ నారంగ్ నాతో అన్నారు. మా నాన్నగారు మీ సినిమాలు చేసి బాగా డబ్బులు సంపాదించాం. కానీ ఆ తర్వాత అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ పెట్టిన తర్వాత మీకు సినిమాలు రాకుండా పోయాయి కదా (నవ్వుతూ). ఇక మీ మూడో తరం నిర్మాత జాన్వీకి ఆల్ ది బెస్ట్. ఇక జాన్వీతో కూడా సినిమా చేస్తే మూడు జనరేషన్స్‌తో చేసినట్లవుతుందని' చిరంజీవి అన్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332